


నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 31, అక్టోబర్ 2025 16 పేజీలు




## భావితరాలకు వేదాలు ఎంతో ముఖ్యం

భగవద్గీత హనుమాన్ చాలీసా గ్రంథాల విశిష్టతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

గోరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

పిల్లయిపల్లి గ్రామంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పర్యటన

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

2లో...



# మొంథా తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలి**

**జిల్లా కలెక్టర్లకు ఎస్పీలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త అక్టోబర్ 30

మొంథా తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రాణ, పశు, ఆస్తి నష్టం వంటివి జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్లకు ఎస్పీలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. గురువారం ఆయన హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు , ఇతర ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రంలోని మంత్రులు ,జిల్లా కలెక్టర్లు ,ఎస్పీలు,జిల్లా అధికారులతో తుఫాను ప్రభావం పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 16 జిల్లాలపై తుఫాను ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించింది, దీనిపై ముందస్తు చర్యలు తీసుకున్నా ఇది వరి కోతల కాలం

2 లో..



# పంట నష్టంపై క్షేత్ర స్థాయిలో.. పరిశీలన

**తీవ్రంగా దెబ్బతిన్న వరి, పత్తి పంటలు వివరాలు సేకరిస్తున్న అధికారులు**

**కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న అధికారులు**

**రెండు రోజుల్లో పూర్తిస్థాయి నివేదికలు ఇచ్చేలా చర్యలు**

**ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్లు**

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

మొంథా తుఫాన్ ప్రభావం ఉమ్మడి నల్గొండ జిల్లా పై తగ్గింది. గురువారం తుఫాన్ ప్రభావం లేకపోవడంతో జనం ఉపశమనం పొందారు. రోజువారి కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారు. ఆకాశానికి చిల్లిపడిందా అన్నట్లు వర్షం కురవడం చెరువులు, వాగులు, వంకలు పొంగి పొర్లడం, పంటలన్నీ నీటి పాలవడంతో రైతులు, ప్రజలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఏ గ్రామంలో చూసినా

2 లో..



2 లో..

# ఆగుతూ.. సాగుతున్న కొనుగోళ్లు

**అందిన కాడికి దోచుకుంటున్న అక్రమ**

**వే బ్రిడ్జి కాంటాలే అక్రమ తూకాలకు అడ్డాలు**

**బ్యాంకు గ్యారంటీలు ఇస్తేనే ధాన్యం దిగుమతులు అంటున్న అధికారులు**

**మిల్లింగ్ ఛార్జీలు చెల్లిస్తేనే ధాన్యం దించుకుంటామంటున్న మిల్లర్లు**

**తొలగని సందిగ్ధతీరని అన్నదాతల ఆక్రోషణలు**

**తూకాల కోసం నిరీక్షిస్తున్న ధాన్యం రాశులు**

**అట్టాసంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**

**ముందుకు సాగని తూకాలు**

యాదాద్రి భువనగిరి బ్యూరో వార్త: ప్రభాతవార్త

ధాన్యం కొనుగోలు సీజన్ మొదలై వారం దాటినా, చాలా మండలాల్లో కొనుగోలు ప్రక్రియ గందరగోళంగా సాగుతోంది. కేంద్రాలు తెరవడమే తప్ప, తూకాలు జరగడం లేదు.

## మొంథా తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

అయినందున అనుకోని ఉపద్రవం రైతులకు ఆవేదన మిగులుస్తోంది, అధికారులు అప్రమత్తంగా ఉండాలి.అందరి సెలవులు రద్దు చేసి క్షేత్రస్థాయిలో పర్యటించేలా చూడాలని కలెక్టర్లకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఈదురు గాలులతో విద్యుత్ అంతరాయం కలగుండా విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండాలి .రోడ్లపై బ్రిడ్జిలు, లో లెవల్ కాజ్ వే ల వద్ద, దెబ్బతిన్న రోడ్ల వద్ద ట్రాఫిక్ ను డైవర్ట్ చేయాలి. ప్రజలు అవసరమైతే తప్ప రోడ్లపైకి రాకుండా అవగాహన కల్పించాలి. అవసరమైనచోట అత్యవసర వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలి.24 గంటలు ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించాలి. అధికారులతో సమన్వయం చేసుకుని ఉమ్మడి జిల్లాల మంత్రులు కలెక్టర్లను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి .జిల్లా కలెక్టర్లు ఎప్పటికప్పుడు సమాచారాన్ని సంబంధింత జిల్లా ఇంచార్జ్ మంత్రికి తెలపాలి. వాగులు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో స్థానిక ప్రజలను అప్రమత్తం చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలి.ప్రాజెక్టుల ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. ముందు జాగ్రత్త చర్యగా అన్ని ప్రాజెక్టుల ఇంజనీరింగ్ అధికారులు ప్రాజెక్టుల వద్ద అందుబాటులో ఉంటూ ప్రాజెక్టుల్లో కొద్ది మొత్తంలో ఖాళీగా ఉంచుకోవాలి. పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలి. ప్రాణనష్టం, పశు నష్టం, పంట నష్టం జరగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి. ఏ ఒక్కరి ప్రాణాలకు నష్టం జరగడానికి వీల్లేదు. తుఫాను ప్రభావిత జిల్లా ఇంచార్జ్ మంత్రులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలి.క్షేత్ర స్థాయిలోపర్యటించి ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలి. వారిని ఆదుకునే ప్రయత్నం చేయాలి. ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఇన్చార్జిలను నియమించాలి. ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలి. వర్షాల దృష్ట్యా పంచాయతీరాజ్, మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖలు అప్రమత్తంగా ఉండాలి. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తం కుమార్‌రెడ్డి, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రెవెన్యూ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, తదితరులు మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## పంట నష్టం పై క్షేత్రస్థాయిలో పరిశీలన

**(మొదటి పేజీ తరువాయి..)**

రైతులు కన్నీటి పర్యంతం అవుతున్నారు. ముఖ్యంగా కౌలు రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. కౌలుకు తీసుకొని వరి సాగు చేస్తున్న నాలుగు పైసలు వెనకేసుకుందామని ఆశించిన రైతన్నకు తుఫాను నిరాశ మిగిల్చింది. చేతికొచ్చిన పంట నీటి పాలవడంతో కౌలుకు తీసుకున్న రైతులు ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. భూ యజమానులకు ఏమి చెప్పాలో తెలియడం లేదు. సొంత భూమి కలిగిన రైతులు ఒకవైపు తీవ్రంగా నష్టపోగా మరోవైపు కౌలు రైతులకు కూడా కోలుకోలేని దెబ్బ తగిలింది. ఎక్కడ చూసినా నేలకొరిగిన వరి పొలాలు తడిసి ముద్దయిన పత్తి పంటలు దర్శనమిస్తున్నాయి. రైతన్న ఆవేదన అంతా ఇంతా కాదు. రైతులు తమ గోస ఎవరికి చెప్పుకున్నా తీరని పరిస్థితి. ప్రభుత్వం కూడా ఏ మేరకు నష్టపరిహారము అందజేస్తుందో అర్థం కాని పరిస్థితి. గురువారం ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా దెబ్బతిన్న వరి, పత్తి పంటలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సూర్యాపేట జిల్లాలో 23 మండలాలలో ఏ ఏ గ్రామాలలో తుఫాను ప్రభావము చోటు చేసుకుందో, ఎక్కడ పంటలు దెబ్బ తిన్నాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పూర్తి వివరాలను సేకరిస్తున్నారు. జిల్లాలో 4.30 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. ఎన్ని ఎకరాల్లో నష్టం జరిగిందో అధికారులు అంచనా వేస్తున్నారు. అదేవిధంగా పత్తి పంట కూడా ఏ మేరకు నష్టం జరిగిందో లెక్కలు తెలుస్తున్నారు. పూర్తిస్థాయి నివేదిక తయారు కావడానికి మరో రెండు రోజులు సమయం పట్టే అవకాశం ఉంది. ప్రాథమిక అంచనాలు తయారు చేసినప్పటికీ పూర్తిస్థాయి పంట నష్టం అంచనాలను ప్రభుత్వానికి పంపాల్సి ఉండగా రెండు రోజుల్లో నివేదికలు అందజేయాలని ఆయా జిల్లాల కలెక్టర్లు అధికారులను ఆదేశించారు. దీంతో వ్యవసాయ శాఖ అధికారులు అంతా అదే పనిలో నిమగ్నమయ్యారు. నల్లగొండ జిల్లాలోని 33 మండలాల్లో, యాదాద్రి భువనగిరి జిల్లాలోని 17 మండలాలలో తుఫాను ప్రభావము ఎక్కువగా ఉన్న గ్రామాలలో జరిగిన పంటల నష్టాన్ని అంచనా వేస్తున్నారు. ఒకవైపు అధికారులు పంటలు నష్టాన్ని అంచనా వేస్తుండగా మరోవైపు పలు పార్టీల నాయకులు దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తూ రైతులకు నష్టపరిహారం అందించాలని అన్నదాతను ఆదుకోవాలని కోరుతున్నారు. ప్రభుత్వం అన్నదాతను ఆదుకునే విషయంలో నిరక్ష ్యం చేస్తే ఆందోళనలు చేపడతామని పలు పార్టీల నాయకులు హెచ్చరిస్తున్నారు. దెబ్బతిన్న పంటలకు ఏ పద్ధతిలో నష్టపరిహారం అందజేస్తారో ప్రభుత్వము ఇంతవరకు నియమ నిబంధనలు ప్రకటించలేదు. ఎక్కువ ప్రాంతాల్లో వరి పైరులన్నీ నేలకొరిగాయి. పత్తి తడిసి ముద్దయింది. పెట్టుబడులు కూడా పెద్ద మొత్తంలో పెట్టారు. అన్నదాతకు నష్టపరిహారం చెల్లించే విషయమై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని పలు పార్టీల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా మరోవైపు అధికారులు కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్నారు. ఒకవేళ ధాన్యం తడిస్తే వెంటనే మిల్లులకి తరలించేలా చర్యలు తీసుకుంటున్నారు. కొనుగోలు కేంద్రాలను మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు పర్యవేక్షిస్తున్నారు. ఒక్కొక్క ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఒక ప్రత్యేక అధికారిని ఇన్చార్జిగా నియమిస్తున్నారు. వర్షం కురిస్తే మరో ప్రాంతానికి తరలించి తడవకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రత్యేక అధికారిపై ఉంటుంది.ధాన్యం కొనుగోలుపై నివేదికలను కూడా సదరు ప్రత్యేక అధికారి కలెక్టర్లకు అందజేయాలి. ప్రస్తుతము వరి పొలాలు కోయకుండా రైతులకు అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. జిల్లా కలెక్టర్లు ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేస్తున్నారు. వరద ఉధృతి ఉన్న ప్రాంతాలను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఉమ్మడి జిల్లాలో కలెక్టర్లు ఆదేశించారు. జిల్లా ఎస్పీలు కూడా వరద ఉధృతి ప్రాంతాలను సందర్శించారు. బ్రిడ్జిలపై, కల్వర్టులపై నీరు ప్రవహిస్తుండడంతో ట్రాఫిక్ ను మళ్లించే చర్యలు చేపట్టారు. మూసి ప్రాజెక్టు వరద ఉధృతి తగ్గకపోవడంతో పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు. సూర్యాపేట జిల్లాలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ పలు మండలాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాలను, దెబ్బతిన్న పత్తి, వరి పొలాలను పరిశీలించారు. అదేవిధంగా నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్చంద్ర మాడుగుల పల్లి మండలం చిరుమర్తి గ్రామంలో ఐకెపి కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఎక్కువ రోజులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉంచవద్దని వెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు.

నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలన్నారు. నల్లగొండ జిల్లా తిప్పర్తి మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్చంద్ర పవర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్ర నిర్వహణలో నిరక్ష్యం వహించిన కొనుగోలు కేంద్రం ఇన్చార్జికి షోకాజ్ నోటీస్ జారీ చేశారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన దాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోకపోవడంతో, మిల్లులకు తరలించే విషయంలో నిరక్ష ్యం వహించడంతో రైతులు కలెక్టర్కు ఫిర్యాదు చేయగా కేంద్రం ఇన్చార్జికి షోకాజ్ నోటీస్ జారీ చేశారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ జిల్లాలోని నూతనకల్, మిరియాల, నెమ్మికల్ తదితర గ్రామాలలో ఐకెపి కేంద్రాలను, దెబ్బతిన్న వరి, పత్తి పంటలను పరిశీలించారు. దెబ్బతిన్న రహదారులు, బ్రిడ్జిలపై నీరు ప్రవహిస్తున్న ప్రాంతాలను పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏది ఏమైనప్పటికీ రెండు రోజుల్లో ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా జరిగిన పంటల నష్టం వివరాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## భావితరాలకు వేదాలు ఎంతో ముఖ్యం

**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 30 (ప్రభాత వార్త):** భావితరాలకు వేదాలు, పురాతన గ్రంథాలు స్ఫూర్తినిచ్చే మార్గదర్శకాలు అవుతాయని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలంలోని పిల్లయిపల్లి గ్రామం లో సప్తపర్ణి ఫౌండేషన్, వేద భారతి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన భగవద్గీత-హనుమాన్ చాలీసాపుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ భగవద్గీత, హనుమాన్ చాలీసా వంటి పవిత్ర గ్రంథాలు మనకు ఆధ్యాత్మికత, ధైర్యం, విశ్వాసం, వ్యక్తిత్వ నిర్మాణం నేర్పుతాయని, వేదాలను భావితరాలకు అందించడం, వాటిని లిప్యం తరీకరణ చేయడం గొప్ప సేవ. సప్తపర్ణి , వేద భారతి ఫౌండేషన్లు పర్యా వరణ పరిరక్షణ, గోరక్షణ, గో సేవ, సమాజ సేవ వంటి రంగాల్లో చేస్తున్న సేవలు అభినందనీయమైనవని అన్నారు. భగవద్గీత జీవన విధానానికి మార్గదర్శకమని,విద్యతో పాటు ఆధ్యాత్మికతను అలవాటు చేసుకుంటే మానవ విలువలు పెరుగుతా యన్నారు. హనుమాన్ చాలీసా వంటి పవిత్ర గ్రంథాల ద్వారా భక్తి, ధైర్యం పెంపొందుతాయని గవర్నర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమం తరావు, డీసీపీ ఆకాంక్ష యాదవ్, చౌటుప్పల్ తహసీ ల్దార్ శేఖర్ రెడ్డి, వేద భారతి ట్రస్ట్ వ్యవస్థాపకులు రేవల్ల అవధాని, చిన్మయ మిషన్ ఇండియా అధినేత ఆనంద స్వామి, సప్తపర్ణి వ్యవస్థాపకులు వారణాసి సూర్యనారాయణ, కాంచీ కామకోటి ప్రతినిధి చల్లా విశ్వనాథ్ శర్మ, పద్మశ్రీ సాయిబాబాగౌడ్, కొంపెల్లి సహదేవ్, సుజాత, జయరాం తదితరులు పాల్గొన్నారు.

## ఆగుతూ.. సాగుతున్న కొనుగోళ్లు

తగిన సిబ్బంది లేకపోవడం, వే బ్రిడ్జిల పనితీరు లోపించడం, మిల్లర్ల అనాసక్తితో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

### వే బ్రిడ్జి తూకాల్లో అక్రమాలు...

వాతావరణ పరిస్థితులు సహకరించకపోవడంతో అక్రమ వ్యాపారులు రైతుల అమాయక తత్వాన్ని ఆసరాగా చేసుకుని వే బిజీ కాంటాలనే కొనుగోలు కేంద్రాలుగా అడ్డాలుగా ఎంచుకోని తూకాల్లో శఠగోపం పెడుతూ కర్షకులను నిలువునా దోచుకుంటున్నారు.. వే బ్రిడ్జ్ యంత్రాలు సరైన కేలిబ్రేషన్ లేకుండా వాడుతున్నారని సమాచారం. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి చేతులు దులుపుకుంటున్నారా తప్ప వచ్చిన ధాన్యాన్ని మ్యాచ ర్ రావడంలేదని కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ధాన్యం తూకం వేయడం లేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిర్దేశించిన తేమ శాతం రావడానికి వాతావరణ పరిస్థితులు సహకరించకపోతుండడంతో తమ ధాన్యాన్ని ఎక్కడ ఆరబెట్టలో తెలియని నెలకొనడంతో తమ పరిస్థితిని అర్థం చేసుకున్న నాథుడే కరువయ్యారని కర్షకులు కన్నీళ్ల నడుమ కొట్టుమిట్టాడుతున్నారు.

బ్యాంకు గ్యారంటీలు ఇస్తేనే ధాన్యాన్ని దిగుమతులు చేస్తామనిసివిల్ సప్లై శాఖ అధికారులు స్పష్టంగా చెబుతున్నారు .మిల్లర్లు బ్యాంకు గ్యారంటీలు సమర్పించకపోతే ధాన్యం అప్పగింత జరగదని అధికార యంత్రాంగం స్పష్టం చేస్తుండడంతో మిల్లర్లు తీవ్ర అయోమయానికి గురవుతున్నారు.అయితే ఈ ప్రక్రియ ఆలస్యం కావడంతో కేంద్రాల వద్ద ధాన్యం నిలిచిపోయింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 53 రైస్ మిల్లులు ఉండగా ఇప్పటివరకు కేవలం ఆరు రైస్ మిల్లులు మాత్రమే ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు బ్యాంకు గ్యారంటీలు చెల్లించినట్లు సమాచారం. ఇదిలా ఉంటే ఏండ్ల తరబడి నుంచి పెండింగ్ లో ఉన్న మిల్లింగ్ ఛార్జీలు చెల్లించకపోతే కొత్తగా ధాన్యం స్వీకరించలేమని కొంతమంది మిల్లర్లు స్పష్టం చేస్తుండడంతో అధికార యంత్రాంగం సైతం అయోమయంలో పడ్డట్లు కనిపిస్తుంది. వాస్తవంగా గత ఆరు సంవత్సరాలుగా ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు ఎటువంటి బకాయిలు లేకుండా నిజాయితీగా ప్రభుత్వానికి సీఎంఆర్ రూపకంగా బియ్యాన్ని ఎగుమతి చేసిన మిల్లర్లకుసైతం మిల్లింగ్ చార్జీలు చెల్లింపుల్లో అధికారులు నిరక్ష్యం చూపుతున్నారన్న ఆరోపణలు సైతం లేకపోలేదు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే తరహాలో కొంతమంది మిల్లర్లు వందల కోట్ల విలువ చేసే ధాన్యాన్ని దారి మళ్లించిన సంఘటన దృష్టిలో పెట్టుకొని తమకు చెల్లించాల్సిన మిల్లింగ్ చార్జీలు చెల్లించడం లేదని పలువురు మహిళలు తమ గోడును ప్రభాతవార్తతో వెలు బుచ్చారు.దీంతో అధికారులూ, మిల్లర్లూ ఒకరిపై ఒకరు బాధ్యత నెడుతుండగా, మధ్యలో రైతులు నలిగిపోతున్నారు.

### కేంద్రాల్లో నిలిచిన ధాన్యం రాశులు..

యాదాద్రి భువనగిరి జిల్లాలో 329కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటివరకు 328 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు .ఇందులో 146 ఐకెపి ,165 పీఏ సిఎస్ ,14 ఎఫ్పి ఓ ,3 మెప్మా ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేలా అధికారులు కసరత్తు చేశారు. ఇందులో ఇప్పటివరకు 328 కొనుగోలను కేంద్రాలు ప్రారంభించినట్లు తెలుస్తుంది.చాలా మండలాల్లో రైతులు తమ ధాన్యం ట్రాక్టర్లలో లేదా షెడ్‌లలో ఉంచి తూకాల కోసం రోజులు గడుపుతున్నారు.వానలు పడితే ధాన్యం తడవడం, నాణ్యత తగ్గిపోవడం భయాందోళన కలిగిస్తోంది.కొన్ని చోట్ల 2-3 రోజులుగా తూకాలు నిలిచిపోవడంతో రైతులు ఆగ్రహంతో అధికారులను నిలదీశారు. ఇప్పటివరకు జిల్లాలో 805 మంది రైతుల నుంచి సుమారుగా 61 71 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఖరారు చేసినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

### రైతుల ఆక్రోశం..

ప్రభుత్వం అన్నదాత మా తల్లిదండ్రి' అంటుంది, కానీ మా ధాన్యం కొనకపోతే ఆ మాటలు ఏం ఉపయోగం? మేము అప్పుల అప్పుల ఊబిలో ఇరుక్కుంటున్నాం, మాగోస ఎవరు చెప్పుకుంటే తీరుతుందో తెలియని గందరగోళ పరిస్థితులు నడుమ కొట్టుమిట్టాడుతున్న మని అన్నదాతలు ఆందోళనలో కొట్టుమిట్టాడుతున్నారు.కాగకొన్ని కేంద్రాల్లో సాంకేతిక సమస్యలు ఉన్నాయన్నది నిజం. తూకాల యంత్రాల సర్వీస్ చేయిస్తున్నారు. బ్యాంకు గ్యారంటీలు, మిల్లింగ్ ఛార్జీలు వంటి సమస్యలు త్వరలో పరిష్కరిస్తామని స్పష్టం చేస్తున్నారు.

### పరిస్థితి ఎప్పుడు చక్కబడుతుందో..

ప్రస్తుతం జిల్లాలో సుమారు 45,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోయినట్టు సమాచారం. ఈ పరిస్థితి కొనసాగితే నిల్వలు పాడై పెద్ద నష్టం సంభవించే అవకాశం ఉంది. ప్రస్తుత నెలకొన్న వాతావరణ పరిస్థితుల్లో ధాన్యం తూకాలను నిలిపివేయడంతో అన్నదాతల పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యి అన్న చందనంగా తయారయింది.రైతుల చెమటతో పండించిన ధాన్యం పాడైపోకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడంతో పాటు కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యాన్ని సకాలంలో తూకాలు జరిగేలా అధికారులు ఏ మేరకు చొరవ చూపుతారో వేచి చూడాల్సిందే.

# ప్రజా ఉద్యమాల చరిత్ర కలిగిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కూనంనేని

*హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 30, ప్రభాతవార్త :*

దేశంలో అనేక ప్రజా ఉద్యమాలతో 100 సంవత్స రాల పైబడిన చరిత్ర కలిగిన పార్టీ భారతీయ కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనం నేని సాంబశివరావు అన్నారు. గురువారం హుజూర్ నగర్ పట్టణంలో జరిగిన సూర్యాపేట జిల్లా సిపిఐ పార్టీ విస్తృత కౌన్సిల్ సమావేశం పట్టణ సిపిఐ పార్టీ కార్యదర్శి గుండు వెంకటే శ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లా డుతూ సామాజిక న్యాయం, ఆర్థిక సమాన త్వం, ప్రజాస్వా మ్య లౌకిక విలువల కోసం కమ్యూని స్టు పార్టీ నిలబడి పోరాడిందన్నారు. కమ్యూని స్టులు ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేశారని చేస్తున్నారని అన్నారు. భారత స్వాతంత్ర స్వదేశీ సంస్థానాల విముక్తి కోసం కమ్యూనిస్టు పార్టీ ముందుండి పోరాడింద న్నారు. దేశంలో కమ్యూ నిస్టు పార్టీ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తవుతు న్న సందర్భంగా ఖమ్మం జిల్లా కేంద్రంలో డిసెంబర్ 26వ తారీఖున భారీ బహిరంగ సభ ను 5 లక్షల మందితో నిర్వహిం చేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు దేశ చరిత్ర లోనే తెలంగాణ ప్రాంత రైతాంగ సాయుధ పోరాటం ఎన్నో మార్పుల కు కారణమైందన్నారు. నాటి కమ్యూనిస్టు నాయకు లు రావి నారాయణ రెడ్డి, బద్దం ఎల్లా రెడ్డి, మగ్దూం మొయినుద్దీన్ లాంటి కమ్యూ నిస్టు యోధులు తెలంగాణ ప్రజలను విముక్తుల్ని చేయడం లో క్రియాశీలక పాత్ర పోషిం చారన్నారు అధికారం లేకున్నా కమ్యూనిస్టులు చేసిన పోరాటాలు త్యాగా లు బలి దానాలతో ప్రజల కోసం నిలబడుతున్నా రన్నారు. హంగు ఆర్భా టాల కోసం 100 వసంతాల బహిరంగ సభ నిర్వహించ డం లేదని,గత త్యాగాల చరిత్ర ను ప్రజల ముందు ఉంచేందు కే సభ నిర్వహి స్తున్నామ న్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరి స్తున్న విధానాల వలన దేశంలో మతోన్మాదం విప రీతంగా పెరుగుతుందని అన్ని రంగాలలో మత ప్రాధాన్యత పెంచుతూ ప్రజల మధ్య వైశమ్యాలు సృష్టిస్తుందన్నారు. బిజెపి విధా నాలకు



వ్యతిరేకంగా సామ్యవాద లౌకిక భావా లను పెంపొందించేం దుకు సామాజిక మార్పు తెచ్చేం దుకు కమ్యూనిస్టులు కృషి చేస్తారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆశించిన అభివృద్ధి చేయకపో వడానికి గత ప్రభుత్వం చేసిన అప్పులు ఒక కారణమైతే, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలంగా ణ రాష్ట్రానికి రావలసిన నిధులు ఇవ్వకుండా కుట్ర లు చేస్తుందని ఆరోపించా రు. జూబ్లీహిల్స్ ఉప ఎన్ని కలో కాంగ్రెస్ పార్టీకి సిపిఐ పూర్తి మద్దతు ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రజలు ఎదుర్కొం టున్న రాజకీయ సవాళ్ల యిన మతోన్మాదం, మూల ధన ఆధిపత్యం, కార్పొరేట్ శక్తుల దోపిడీ లాంటి సమస్యలకు పరిష్కారం కమ్యూనిజమేనని అన్నా రు. సామ్యవాద లౌకిక శక్తులన్నీ ఐక్యంగా ప్రజా ఉద్య మాలతో అన్ని రంగాల అభివృ ద్ధికి కృషి చేయాలన్నారు. ప్రపంచం లో నిషేధానికి గురైన ఆధా ని గ్రూపు కు ప్రభుత్వ రంగ సంస్థలను కట్టబెట్టి ప్రజల సొమ్మును దారాదత్తం చేయడం బిజెపి దివాలా కోరు తనానికి నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ రంగ సంస్థల న్నింటినీ ప్రైవేట్ పరం చేస్తూ బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తుందని ఆరోపించారు. నష్టాల పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొ రేట్ వ్యక్తులకు అప్పగించి వారికి రుణాలు మాఫీ చేయడం, రాయి తీలు ఇవ్వడం, సహాయం చేయ డం ఏమిటని ప్రశ్నించారు. ఎల్ఐసి లాంటి సంస్థల్లో కూడా ప్రైవేట్ సంస్థలకు లాభం చేకూర్చేలా మార్పు లు చేస్తూ కార్పొరేట్ శక్తుల కు జాతీయ సంపదను దోచి పెట్టేందుకు బిజెపి ప్రభు త్వం కృషి చేస్తుందన్నారు కేంద్రంలోని ఎన్నికల సం ఘం పారదర్శకంగా, జవా బుదారితనం గా పనిచేయ డం లేదన్నారు ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రా లలో ఓటర్ల జాబి తాను సవరిస్తూ అర్హులైన అణగారిన వర్గాల ఓట్లను తొలగిస్తూ ప్రజా స్వామ్యా న్ని పరిహాసం చేస్తున్నార న్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రాజ్యాంగ వ్యతిరేకమైన అంశా లపై ఐక్య పోరా టా లతోనే ప్రజల్లో మార్పు వస్తుందన్నారు. సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ రాష్ట్రంలో తుఫాన్ తో పత్తి, వరి తదితర పంటలకు అపార నష్టం జరిగిందని, రైతు లు తీవ్రంగా ఇబ్బందు లు పడుతున్నారని అన్నా రు. రాష్ట్రం లో వరి,పత్తి లాంటి వ్యవసాయ ఉత్ప త్తులను ఎటువంటి ఆంక్షలు లేకుండా ప్రభు త్వం కొనుగోలు చేసి, పంట నష్ట పోయిన రైతులకు పూర్తి స్థాయిలో నష్టపరి హారం అందజేసి ఆదుకోవా లని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై సవతి తల్లి ప్రేమ చూపకుండా పార్టీల కతీతంగా నష్టపో యిన రైతులందరికీ వెంటనే సహాయం అందించాలని డిమాండ్ చేశారు. బీసీ రిజ ర్వేషన్ అమలు కాకుండా మోసం చేస్తుంది ముమ్మా టికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదిం చి పంపిన బిల్లు గవర్నర్ ఆమోదించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రధాని వీపీ సింగ్ మండల్ కమిషన్ ను అమల్లోకి తెచ్చినప్పుడు కూడా బీసీ ప్రజలను పక్కదారి పట్టించి మోసం చేసింది బిజెపి పార్టీనే కదా అని అన్నారు. బీసీల ప్రధ మ శత్రువు బిజెపి ప్రభు త్వం పార్టీనేనని తెలంగాణ ప్రజలు గ్రహించారన్నారు. సిపిఐ పార్టీ 100 వసంతా ల బహిరంగ సభలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. ఈ సిపిఐ జిల్లా కౌన్సిల్ సమావే శంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, గన్న చంద్రశేఖర్ సిపిఐ పట్టణ కార్యదర్శి సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీనివాస్ దేవరం మల్లేశ్వరి, ధూళి పాల ధనుంజయనాయు డు, ఉస్తేలనారాయణ రెడ్డి, మండవ వెంకటేశ్వర్లు, సాయిబలి,మేకల శ్రీనివాస్ బద్దం కృష్ణారెడ్డి, పోకల వెంకటేశ్వర్లు, బూర వెంకటే శ్వర్లు తదితరులు పాల్గొ న్నారు.

# ఏసీబీ వలలో చిక్కిన దేవస్థాన అధికారి

### 1,90,000.రూ లంచం తీసుకుంటూ పట్టుబడిన అధికారి.

### నాంపల్లి కోర్టులో హాజరు

### జ్యుడీషియల్ రిమాండ్ కు తరలింపు.

*యాదగిరిగుట్ట, అక్టోబర్ 30, ప్రభాతవార్త:*

యాదగిరిగుట్ట దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న ఎలక్ట్రికల్ ఈఈ ఊడెపు రామారావు కార్యాలయంలో బుధవారం రాత్రి సుమారు 9 గంటల నుండి ఏసీబీ అధికారుల సోదాలు నిర్వహించారు.బుధవారం సాయంత్రం మేడిపల్లిలో నల్గొండకు చెందిన ఒక చిన్న కాంట్రాక్టర్ నుంచి ఈఈ రామారావు 1,90,000 రూపాయలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్గా పట్టుబట్టారు.ఈ ఘటనపై నల్లగొండ రేంజ్ ఏసీబీ డీఎస్ జగదీష్ చంద్ర మీడియాతో మాట్లాడుతూ తెలిపిన వివరాల ప్రకారం.చిన్న చిన్న కాంట్రాక్టులు చేస్తూ మిషనరీ రిపేరింగ్, కరాబైన మిషన్లు రీప్లేస్మెంట్ చేస్తూ ఉండే వ్యక్తి యాదగిరిగుట్ట దేవస్థానంలో మూడు నెలల క్రితం టెండర్ ద్వారా దేవస్థాన ప్రసాదం తయారీ కేంద్రంలో ఒక మిషన్ సప్లై చేశారు అందుకు గాను 11 లక్షల 50 వేల రూపాయల బిల్లు కాగా ఆ బిల్లు సాంక్షన్ చేసి కాంట్రాక్టర్కు ఇవ్వడానికి



యాదగిరిగుట్ట దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న ఎలక్ట్రికల్ ఈఈ ఓడెపు వెంకట రామారావు బిల్ పాస్ చేసేందుకు గాను ఆ బిల్లులో ట్వంటీ పర్సెంట్ కమిషన్ అడగగా సదరు కాంట్రాక్టర్ అంత డబ్బులు ఇవ్వలేనని బతిమిలాడి 1,90,000. రూపాయలు ఇస్తానని బిల్లు పాస్ చేయాలని ఈఈ రామారావును కోరారు.కానీ సదర్ కాంట్రాక్టర్ దేవస్థాన ఉద్యోగికి లంచం ఇవ్వడం ఇష్టం లేక నల్లగొండ ఏసీబీ అధికారులకు కంప్లైంట్ చేశాడు.ఆ కంప్లైంట్ పై స్పందించిన ఏసీబీ అధికారులు విచారణ చేయగా గతంలో రామారావుపై అనేక ఆరోపణలు వచ్చాయని గతంలో సస్పెండ్ కూడా చేసినట్లుగా వారి విచారణలో తెలుసుకున్న అధికారులు కాంట్రాక్టర్ తో రామారావు లంచం అడుగుతూ మాట్లాడిన ఆడియో వీడియోలను ఆధారంగా చేసుకుని ఏసీబీ అధికారులు ఈఈ రామారావును ట్రాప్ చేశారు.అందులో భాగంగా బుధవారం బోడుప్పల్ ప్రాంతంలో కాంట్రాక్టర్ వద్ద నుండి 1,90,000 నగదు ఈఈ రామారావు తీసుకుంటుండగా ఏసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు.అనంతరం ఆ డబ్బును స్వాధీనం చేసుకొని యాదగిరిగుట్ట దేవస్థానంలో ఈఈ రామారావు చాంబర్లో అదే సమయంలో ఎల్బీనగర్ లోని రామారావు ఇంట్లో రెండు చోట్ల ఒకే సమయంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు.ఎల్బీనగర్ రామారావు ఇంట్లో ఇంకా సోదాలు కొనసాగుతున్నాయని తెలిపారు.యాదగిరిగుట్ట అధికారులతో ప్రొసీడింగ్ కంప్లీట్ చేసి గురువారం ఈఈ రామారావును నాంపల్లి కోర్టులో ప్రవేశపెట్టి జ్యుడీషియల్ రిమాండ్కు తరలిస్తున్నట్టుగా తెలిపారు.ఈ సందర్భంగా ఏసీబీ డిఎస్పి జగదీష్ చంద్ర మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు వారు చేయవలసిన పని చేయకుండా లంచం డిమాండ్ చేస్తే వెంటనే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు కాల్ చేసి చెబితే మీ వివరాలు గోప్యంగా ఉంచి కంప్లైంట్ పై విచారణ జరిపిన అనంతరం ఆ కంప్లైంట్ కరెక్ట్ అని ఎవిడెన్స్ దొరికిన తర్వాత వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## నేరాలు-దారుణాలు

# రఘునాథపురం ఐకెపి కేంద్రం ఆర్డీవో ఆకస్మిక తనిఖీ



*రాజపేట, అక్టోబర్ 30, ప్రభాతవార్త :*

రాజాపేట మండలం రఘునాథపురం లోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిబంధనల ప్రకారం ధాన్యం విక్రయించాలని, దళారులకు అమ్మొద్దని కోరారు. వసతుల పట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు కమిటీ సభ్యులకు తగు సూచనలు ఇచ్చారు. తహసిల్దార్ ఇంద్రకర్ అనిత, ఏపిఎం మురారి, ఆర్ ఐ రమేష్, వ్యవసాయాధికారిని పద్మజ, సీసీలు, పిసిసి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# విశాల ధర్నాను విజయవంతం చేయాలి



*తుర్కపల్లి ,అక్టోబర్ 30 ప్రభాత వా*

నవంబర్లో బీఎస్పీ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ లో నిర్వహిస్తున్న విశాల ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జ్ నల్ల బిక్షపతి అన్నారు.గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు చింతకింది సత్తయ్య ఆధ్వర్యంలో వాల్పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్లు అంశాన్ని 9వ షెడ్యూల్లో చేర్చాలని ఏకైక డిమాండ్తో బిఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరా పార్కులో విశాల ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.ప్రస్తుతం బీసీలకు అమలు అవుతున్న 27!! రిజర్వేషన్ల కోసం బీఎస్పీ పార్టీ వ్యవస్థాపకుడు కాన్సీరామ్ నేతృత్వంలో 42 రోజులు దేశ పార్లమెంటు ముందు మండల్ కమిషన్ అమలు చేయండి, కుర్చీ దిగండి అనే నినాదంతో సుదీర్ఘ నిరసన కార్యక్రమం చేపట్టిన విషయం తెలిసిందేనని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి రాపోలు నరసింహారెడ్డి, పల్లెపాటి జమ్మయ్య, కోట శంకరయ్య, కొంతం రాంనర్సయ్య, నర్సింలు పాల్గొన్నారు

# మెగా రక్తదాన శిబిరం



*యాదగిరిగుట్ట, అక్టోబర్, 30,ప్రభాతవార్త:*

యాదగిరిగు పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా గురువారం ఏసిపి శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో పట్టణంలోని లక్ష్మి ఫంక్షన్ హాల్ నందు మెగా రక్త దాన శిబిరం నిర్వహించారు. డిసిపి అక్షన్ష్ యాదవ్ పారంభించి రక్తదానం చేశారు. యాదగిరిగుట్ట ఇన్స్పెక్టర్ బి భాస్కర్, ఆలేరు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మరియు రాజపేట, తుర్కపల్లి, మోటకొండూరు, గుండాల పోలీస్ స్టేషన్ల ఇంచార్జ్ ల తో పాటు వారి సిబ్బంది, ప్రజలు, మండలంలోని యువత అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయడం జరిగింది.

## చెరువు అలుగుతో రాకపోకలకు ఇబ్బంది





*నడిగూడెం, అక్టోబర్ 30, ప్రభాతవార్త*

:మండల కేంద్రమైన నడిగూడెంలో చౌదరి చెరువు అలుగు కొనసాగుతుంది. రెండు రోజులుగా అలుగు పోస్తుండడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. బీసీ, ఎస్సీ కాలనీలో జలమయమయ్యాయి. పలు గృహాల్లోకి వరద నీరు చేరింది. అధికారులు నీటి మళ్లింపు చర్యలను చేపట్టడంతో ప్రజలు కొంతమేరకు ఉపశమనం పొందారు. లేనిపక్షంలో పూర్తిస్థాయిలో గృహాల్లోకి నీరు చేరి ఉండేందుకు ఇబ్బంది కలిగేది. గురువారం కూడా వరద నీరు అలుగు గుండా ప్రవహిస్తుంది. ఈ వరద నీరు అంతా సారంగేశ్వర చెరువుకు చేరడంతో వరద ఉధృతి పెరిగి వరి పొలాల పైకి వెళ్తున్నాయి. దీంతో వరి పొలాలన్నీ నీట మునిగాయి. రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేతికి వచ్చిన పంట నీటిపాలైందని వాపోతున్నారు. గురువారం సాయంత్రానికి కొంతమేరకు వరద ఉధృతి తగ్గింది. అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షి స్తున్నారు. సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకుంటున్నారు.

## నీట మునిగిన పంట పొలాలకు నష్ట పరిహారం అందించాలి



*మునగాల ,అక్టోబర్ 30, ప్రభాతవార్త :*

మొంథా తుఫాన్ ప్రభావానికి నీట మునిగిన వరి పంట పొలాలకు పత్తి చేల కు నష్టపరిహారం అందించాలని రైతు సంఘం రాష్ట్రఉపాధ్యక్షులు బుర్రి శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని పలు గ్రామాల లో రైతు సంఘం ఆధ్వర్యంలో వరి పంట, పత్తి చేలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొంథా తుఫాను మండలంలో ఎడ తేరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి గ్రామాలలో వరి పంట పొలాలు నీట మునిగి పోయినాయని రైతు కంట కన్నీరే మిగిలిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఎకరానికి 20నుంచి 25 వేల రూపాయలు పెట్టుబడి పెట్టినారని దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ప్రభుత్వం నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించకుంటే రైతులు ఆత్మహత్య చేసుకోవాల్సి న పరిస్థితి ఏర్పడుతుందన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పంట నష్టాని అంచనా వేసి నీట మునిగిన వరి, పత్తి చేలకు రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ సైదా, రైతు సంఘం జిల్లా నాయకులు బెల్లంకొండ సత్యనారాయణ, వీరబోయిన ఎంకన్న, మండవ వెంకటాద్రి, షేక్ ఖాజాబీ, వెంపటి బ్రహ్మం, ధర్మరాజు, బాబు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

*అనంతగిరి అక్టోబర్ 30 ప్రభాత వార్త:*

మొంథా తుపాను ప్రభావంతో పంటలు దెబ్బతిన్న ప్రతి రైతును ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని కాంగ్రెస్ నాయకులు,మాజీ సర్పంచ్ లింగా రాఘవరెడ్డి ఓ ప్రకటన ద్వారా తెలిపారు.రైతు పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని అన్నారు.ఆరుగాలం పండించి చేతికొచ్చిన పంట ప్రకృతి వైపరీత్యాలకు అపార నష్టం వాటిల్లడం బాధాకరమని ఆయన అన్నారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సలహా మేరకు స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి వ్యవసాయ అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారని,ప్రతి రైతు వెంటే ప్రభుత్వం నిలబడుతుందని,ఎవ్వరూ అధైర్య పడవద్దని చెప్పారు.పంట నష్టపోయిన రైతులు వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం కోఆపరేటివ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ నిరక్ష ్యల్ల వలన ప్రస్తుతం రైతులు ఇబ్బందులకు గురి అవుతున్నారని, రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. పంట ఇన్సూరెన్స్ విషయంలో గత ప్రభుత్వం నిరక్ష ్యల్ల వహించిందని, మాజీ సీఎం కేసీఆర్,కేటీఆర్,హరీష్ రావులకు రైతుల ఉసురు తాకుతుందని విమర్శించారు.రైతులను అన్ని విధాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని, రైతులు అధైర్య పడవద్దని హామీ ఇచ్చారు.

## అన్నదాతను ఆదుకోవాలి

*నడిగూడెం, అక్టోబర్ 30, ప్రభాతవార్త :*



తుఫాను తాకిడికి పెద్ద ఎత్తున వరి, పత్తి పంటలకు నష్టం వాటిల్లడంతో రైతులు నష్టపోయినందున అన్నదాతను ఆదుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్ కోరారు. గురువారం మండలంలోని బృందావనపురం, వేణుగోపాలపురం గ్రామాలలో దెబ్బతిన్న వరి, పత్తి పంటలను పరిశీలించారు. జరిగిన నష్టాన్ని అధికారులకు వివరించారు. నష్టపరిహారం మంజూరు అయ్యేలా అధికారులు ప్రభుత్వానికి నివేదికలు పంపాలన్నారు. నష్టము తీవ్రంగా ఉన్నందున ఎకరానికి 40 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోకపోతే డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కాసాని రాంబాబు, నాగార్జున, సత్యం, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు ఆంజనేయులు, వెంకన్న పాల్గొన్నారు.

## నేలకొరిగిన వరి పంటను లేపి కట్టలు కట్టుకోవాలి



*మునగాల ,అక్టోబర్ 30, ప్రభాతవార్త*

:నేలకొరిగిన వరి పంటలను కట్టలు కట్టుకోవాలని మునగాల మండల వ్యవసాయ అధికారి బి రాజు తెలిపారు. గురువారం మండల పరిధిలోని కలకోవ లో మొంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న వరి పొలాలను పత్తి చేలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ కారణంగా మునగాల మండలంలో జరిగిన పంట నష్ట ప్రాథమిక అంచనాల ప్రకారం వరి పంట 4620 ఎకరాలు,ప్రత్తి పంట 1110 ఎకరాలు నష్టపోయినట్టుగా ప్రాథమిక అంచనా వేస్తూ జిల్లా వ్యవసాయ శాఖకు పంపించడం జరిగిందన్నారు. వ్యవసాయ శాఖ సిబ్బంది అన్ని గ్రామాలలో పర్యటించి పంటలను పరిశీలించడం జరుగుతుందన్నారు.ప్రాథమిక అంచనాకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే రైతు వారిగా తుది జాబితా తయారు చేసి, ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామన్నారు.ఈలోగా రైతులు కొన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.వరి పొలం లో ఎక్కువగా నిలిచి ఉన్న నీటిని కాలువలు చేసి బయటకుతొలగించాలన్నారు.వరి పంట గింజ గట్టిపడే దశ నుంచి కోత దశలో ఉండటం వల్ల బాగా పెరిగిపోయి కింద పడిపోయాయన్నారు.వరి పైరు నేలకొరిగితే వరి ధాన్యం మొలకలు రాకుండా పంటను పైకి లేపి జడలు కట్టి నిటారుగా నిలబట్టే విధంగా చూసుకోవాలన్నారు.ధాన్యం మొలకెత్తకుండా 50 గ్రాముల ఉప్పును లీటర్ నీటికి కలిపి కంకులు, గింజలు బాగా తడిచేలాగా పిచికారి చేయాలన్నారు. అలాగే పత్తి పంట ఉన్న నల్ల రేగడి నేలల్లో తేమ ఎక్కువ రోజులు ఉండే అవకాశం ఉంది కాబట్టి రసం పిలిచే పురుగులు ఎక్కువ అయ్యే అవకాశం ఉందన్నారు. ఆకులపై మచ్చలు వచ్చే అవకాశం ఉంది కాబట్టి తగిన చర్యలు తీసుకోవాలని రైతుల కు సూచించారు. కలకోవ గ్రామంలో వరి, పత్తి పంటల పరిశీలనలో మండల అభివృద్ధి అధికారి రమేష్ దీన దయాల్ , ఎంపీఓ నరేష్ , ఏఈఓ రమ్య తేజ, మహిత, నాగు, భవాని, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బేతవోలులో రాకపోకలు నిలిపివేత

*చిలుకూరు, అక్టోబర్ 30, ప్రభాతవా*

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా మెంత తుఫాన్ వల్ల చిలుకూరు మండలం బేతవోలు వీర్ల దేవల చెరువు పూర్తిగా నిండి రోడ్డు పై నుండి దిగువకు భారీగా వరద ప్రవహించడంతో రాకపోకలను ఎస్సై సురేందర్ రెడ్డి ట్రాక్టర్ తో అడ్డుపెట్టి రాకపోకలను నిలిపివేశారు. వాహనదారులు ప్రమాదాల బారిన పడకుండా దారి మళ్లించారు. మండల ప్రజలు అత్యవసర సమయాలలో తప్ప బయటకు రావద్దని సూచించారు. తుఫాన్ వల్ల ఎలాంటి ఇబ్బందులు ఉన్న హెల్ప్ లైన్ సెంటర్ కు ఫోన్ చేసి ప్రభుత్వ అధికారుల సేవలు పొందాలన్నారు. చిలుకూరు గ్రామం నుంచి మండలంలోని బేతవోలు, జెర్రిపోతుల గూడెం, చిన్నారి గూడెం ఆచార్యుల గూడెం రాక పోకలకు వాహనదారులు, ప్రయాణికులు కొంత వరకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.




## నీట మునిగిన 25 ఎకరాల వరి ఫలితం ఇవ్వని పెట్టిన పెట్టుబడి



*నడిగూడెం, అక్టోబర్ 30, ప్రభాతవార్త*

:కాగిత రామచంద్ర పురానికి చెందిన రైతు నీలకంఠ వెంకటేశ్వర్లు తనకున్న ఏడెకరాలతో పాటు మరో 18 ఎకరాలను కౌలుకు తీసుకొని వరి సాగు చేస్తున్నాడు. ఈ సాగు కోసం ఏడు లక్షల రూపాయల వరకు అప్పుగా తెచ్చి పెట్టుబడి పెట్టాడు .ప్రస్తుతం పంట చేతికొస్తుంది అనుకుంటున్న సమయంలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు 25 ఎకరాలలో ఒక్క ఎకరం మిగలకుండా పంట మొత్తం నేల వాలింది. చేతికొచ్చిన పంట నేల వాడడంతో పంట దిగుబడి రాదని ఆ రైతు తీవ్ర ఆందోళన చెందుతున్నాడు పెట్టుబడుల కోసం తెచ్చిన ఏడు లక్షల రూపాయల అప్పులు ఎలా తీర్చాలని ఆవేదన చెందుతున్నాడు. ఆరుగాలం కష్టంచి పండించిన పంట నీటి పాలు పోవడంతో పెట్టిన పెట్టుబడి పూడక అప్పుల పాలు అయ్యామని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపరిహారము అందజేయాలని కోరారు.

## నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్



*నడిగూడెం, అక్టోబర్ 30, ప్రభాతవార్త :*

మండలంలోని పలు గ్రామాలలో తుఫాను తాకిడికి దెబ్బతిన్న వరి, పత్తి పంటలను గురువారం రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ పరిశీలించారు. పత్తి, వరి పంటలకు ఎకరానికి 40 వేల రూపాయలు నష్టపరిహారం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు తుఫానుకు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర పర్యటన నిర్వహించి జరిగిన నష్టాన్ని అంచనా వేసి పరిహారము అందేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు తిరపయ్యా, పిచ్చయ్యా, గోపాల్, వెంకన్న, రాములు, ఉపేందర్, నరసయ్యా, రామస్వామి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టం అంచనా వేస్తున్న అధికారులు

*నడిగూడెం, అక్టోబర్ 30, ప్రభాతవార్త :*

తుఫాన్ ప్రభావానికి మండలంలో వివిధ గ్రామాలలో జరిగిన వరి, పత్తి పంటల నష్టాన్ని కై శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. మండలంలోని నడిగూడెం, చాకిరాల, రత్నవరం, ఈకే పేట, రామాపురం, తెల్లబెల్లి, శ్రీరంగాపురం తదితర గ్రామాలలో గురువారం వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర పర్యటన నిర్వహించారు. నేలకొరిగిన వరి పొలాలను పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. జరిగిన నష్టాన్ని అంచనా వేశారు. అదేవిధంగా దెబ్బతిన్న పత్తి పంట వివరాలను కూడా సేకరించారు. వ్యవసాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అధికారులు పంట నష్టం పై అంచనా వేశారు. క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి వివరాలను సేకరిస్తున్నారు. సర్వే నెంబర్లు, ఎన్ని ఎకరాలలో పంట దెబ్బ తిన్నది, రైతుల వివరాలను కూడా తీసుకుంటున్నారు. మండలంలో 13 గ్రామాలలో తుఫాను ప్రభావము అధికంగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. పూర్తిస్థాయిలో ఎన్ని ఎకరాలలో పంట నష్టం వాటిల్లిందో వివరాలు సేకరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి మైసూర్, ఏఈఓ పిచ్చయ్యా, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక కేంద్రంగా సాయి మందిరం

హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 30:

ఆధ్యాత్మిక కేంద్రంగా షిరిడి సాయి మందిర ఆలయం విరాజుల్లుతుందని హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా రైస్ మిల్లర్స్ గౌరవాధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి అన్నారు. గురువారం హాలియా షిరిడి సాయి మందిరం 20 వార్షికోత్సవం సందర్భంగా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ సాయి మందిరంలో నిత్యం పూజా కార్యక్రమాలతో పాటు ధ్యాన కేంద్రంగా కూడా భక్తులకు ఉపయోగపడుతుందన్నారు. హాలియాలోని అన్ని దేవాలయాలు వ్యక్తి క్రమశిక్షణగా వెలిగేందుకు, మానసిక ప్రశాంతంగా జీవించేందుకు దోహద పడుతున్నాయన్నారు. తెల్లవారుజామున కాగడ హారతి తో వార్షికోత్సవ పూజా కార్యక్రమాలు ప్రారంభమై 108 కళాశాలతో శతకటాభిషేకాన్ని పూజారుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారీగా తరలివచ్చిన భక్తులు సాయిబాబాకు



పాలాభిషేకం చేశారు. మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. సాయంత్రం హాలియా పురవీధులో స్వామివారి శోభాయాత్ర మహిళా కోలాటాలు, డప్పు వాయిద్యాలు నడుము అంగరంగ వైభవంగా నిర్వహించడం ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. అదేవిధంగా స్వామివారి అన్న ప్రసాద షడ్ నిర్మాణానికి మాజీ అధ్యక్షులు మిట్టపల్లి వాసులు లక్ష రూపాయల విరాళం ప్రకటించగా వారిని ఆలయ కమిటీ నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ధర్మకర్త మిట్టపల్లి సుబ్బారావు,





అధ్యక్షులు తెలపోలు శేఖర్, కార్యదర్శి సక్రనాయక్, కోశాధికారి మిట్టపల్లి శివకుమార్, కమిషనర్ రామదుర్గారెడ్డి, ఎంపీడీవో సుజాత, ప్రముఖులు మిట్టపల్లి వాసులు, వీరమల్ల కృష్ణయ్య, చీదళ్ల లింగయ్య, భూపాల్ రెడ్డి, రంగా రంజిత్, కుకటపు రమేష్, శేఖర్, యాదగిరి, మంచికంటీ శీను, రవీందర్, వేణు, చిన్న నారాయణ, ఆంజనేయులు, నాగిరెడ్డి, సోమయ్య, రేపాల రమేష్, సముద్రాల శీను, కొక్కు శంకర్, పూజారులు మురళి, మనోజ్ పాండే, రమణాచార్యులు, వెంకటాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# శిశు విక్రయాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తప్పవు: సిడిపిఓ

హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 30:

శిశు విక్రయాలకు, బ్రో నా హత్యలకు పాల్పడితే చట్టా రిత్య చర్యలు తప్పవని సిడిపిఓ సువర్ణ అన్నారు. గురువారం ఐసిడిఎస్ అనుముల ప్రాజెక్టు హాలియా సెక్టార్ పరిధిలోని పంగవానికుంట తండాలో శిశు విక్రయాలు ,భ్రూణ హత్యలు, బాల్య వివాహాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి గ్రామంలో శిశువిక్రయాలు, భ్రూణ హత్యలు, బాల్యవివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని , ప్రతి ఒక్క మహిళ గర్భం దాల్చిన వెంటనే అంగన్వాడీ కేంద్రంలో నమోదు చేసుకోవాలని వారు డెలివరీ కోసం ఏ గ్రామానికి వెళ్తున్నారు అంగన్వాడీ టీచర్ ఫాలో అప్ చేయాలని సూచించారు. శిశు విక్రయాలు, భ్రూణ హత్యల కు, పాల్పడితే చట్టారీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ కే.రమాదేవి, ఐసిపిఎస్, మహేష్, స్కూల్ హెచ్ఎం. సైదిరెడ్డి, పంచాయతీ సెక్రెటరీ.



రాజు, జిపిఓ.పావని, అంగన్వాడీ టీచర్స్, మంగమ్మ , సునీత, ఆశ వర్కర్, సైదమ్మ, గ్రామ పెద్దలు ,గర్భవతులు, బాలింతలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## శిశు అక్రమ విక్రయాలపై అవగాహన

త్రిపురారం, అక్టోబర్ 30. ప్రభాతవార్త:.

శిశువుల అక్రమ విక్రయాలు, కొనడం లాంటివి నేరమని వాటిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అందరూ కృషి చేయాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ గోపిశెట్టి మల్లేశ్వరి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రెండవ అంగన్వాడీ కేంద్రం, ఇందిరమ్మ



కాలనీలలో గురువారం ఆడపిల్లల అక్రమ విక్రయాలు, అమ్మడం, కొనడం, అక్రమ దత్తత లింగ వివక్షత గురించి గృహ సందర్శన చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భిణీ స్త్రీ తన రెండవ, మూడవ కాన్పులో ఆడపిల్ల జన్మిస్తే ఐసిడిఎస్ వాళ్లకు అప్పగించాలని అక్రమ చర్యలు పాల్పడితే కఠినంగా శిక్షలు తప్ప వన్నారు. సమాజ వివక్షతను రూపుమాపేందుకు సామాజిక బాధ్యతతో ప్రజలంతా అప్రమత్త తో కూడిన అవగాహనతో సహకరించాలన్నారు.

## శిశు విక్రయాలు చట్టరీత్యా నేరం



నిడమనూరు ప్రభాతవార్త అక్టోబర్30

మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రం 4వ సెంటర్లో గురువారంఅంగన్వాడి సూపర్వైజర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ శిశువిక్రయాలు చట్టరీత్య నేరమని అన్నారు. మొదట పాప పుట్టి రెండవసారి గర్భిణీ స్త్రీ గా ఉన్న లబ్ధిదారులనుగిబీళి తల్లులు మరియు బాలింతలు అవగాహన సదస్సులో శిశు విక్రయాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. అనేక రకాల శిశువిక్రయాల గురించి అవగాహన సదస్సులో తెలపడం జరిగింది. ఎవరైనా శిశువిక్రియల గురించి ప్రేరేపించిన సహకరించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటారని ఆమె. అన్నారు విక్రయనేరానికి జె జె యాక్ట్ 2015 సెక్షన్ 80,81 ప్రకారం చట్ట విరుద్ధంగా పిల్లల ను పెంచుకోవడం నేరమని చట్ట విరుద్ధంగా పిల్లల్ని దత్తత ఇచ్చిన తీసుకున్నవారికి మూడు నుండి ఐదు సంవత్సరాల వరకు జైలు శిక్ష పడుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లులు. అంగన్వాడి టీచర్ రాజేశ్వరి, పద్మజ, వహీదా, ఝాన్సీ అలివేలు, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ను వెంటనే విడుదల చేయాలి

హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 30:

పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కోరే రమేష్ డిమాండ్ చేశారు. గురువారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఇంటర్, డిగ్రీ కళాశాలలను బందు చేయించారు. ప్రభుత్వం ఫీజు రీఎంబర్స్మెంట్ స్కాలర్షిప్లను ఇవ్వకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తుందన్నారు. ప్రైవేట్ కళాశాలలో కోర్సులు అయిపోయిన విద్యార్థులకు సర్టిఫికెట్ ఇవ్వకుండా కళాశాల యజమాన్యం ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికైనా తక్షణమే బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాలను ఉద్ధీతం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ సాగర్ నియోజకవర్గ నాయకులు వర్షిత్, శివ, అరవింద్, నాగరాజు, ప్రవీణ్, అరుణ్ , చంటి తదితరులు పాల్గొన్నారు.


## వరి పొలంలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి

హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 30:

వర్షాల కారణంగా వరి పొలాలలో మడులలో నీరు నిల్వ ఉండకుండా వచ్చిన వరద వచ్చినట్టు బయటకు వెళ్లేలా చూసుకోవాలని ఏ డి ఏ సరిత రైతులకు సూచించారు. గురువారం అనుముల మండలం ఇబ్రహీంపేట గ్రామంలో పంట పొలాలను పరిశీలించారు. వర్షాలు తగ్గిన తర్వాత కింద పడిన వారిని కట్టర్ గా కట్టాలని దీనితో నీటిలో తడిసిన గింజ రంగు మారదు అన్నారు. కోసిన ధాన్యం మొలకెత్తకుండా ఐదు శాతం ఉప్పు ద్రావణాన్ని కలిపి పిచికారి చేయాలని సూచించారు. పత్తి పంటలో పూత, పిందెలు ఉంటే నీరు లేకుండా చూడాలని వర్షం తగ్గిన వెంటనే తడిపత్తి ఏరోద్దని మొక్కలపైనే బాగా ఆరిన తర్వాత తీయాలని తెలిపారు. తీసిన పత్తిని పొడి ప్రదేశంలో పాలిథిన్ కవర్ పైన ఆరబెట్టాలని, తడిపత్రి నిల్వ చేస్తేబూజుపట్టి రంగు మారి నాణ్యత దెబ్బతింటుందని పేర్కొన్నారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి



పెద్దవూర అక్టోబర్ 30 ప్రభాత వార్త

హైదరాబాద్ బొంగులూరుప్రమిద కన్వెన్షన్ హాల్ నందు గురువారం నాగార్జునసాగర్ నియోజకవర్గం,పెద్దవూర మండల కేంద్రానికి చెందిన కర్నాటి వెంకట్ రెడ్డి చిన్న కుమారుడు,కర్నాటి ప్రమోద్ రెడ్డి నవ్య వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి ఆశీర్వదించారు. నూతన వధూవరులను ఆశీర్వదించిన వారిలో పెద్దవూర తాజా మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, చింతపల్లి తాజా మాజీ సర్పంచ్ సుంకి రెడ్డి పద్మ సంజీవరెడ్డి, పెద్దవూర తాజా మాజీ ఉపసర్పంచ్ ప్రదీప్ రెడ్డి, కర్నాటి వినోద్ రెడ్డి, కర్నాటి మల్లారెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## నాగార్జునసాగర్ జలాశయానికి భారీగా వరద



హాలియా (నాగార్జునసాగర్) ప్రభాతవార్త.

బుధవారం సాయంత్రానికి 8 క్రస్ట్ గేట్లు ఐదు అడుగుల మేర ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు,రాష్ట్రంలో మొంథా తుఫాను ప్రభావం తో అటు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ,కర్ణాటక,ఒడిశా రాష్ట్రాలలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు 4,29,442 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుంది,ప్రస్తుతం జలాశయం నుంచి 97,442 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతుంది,ఈ నేపథ్యంలో జలాశయానికి ఇన్ ఫ్లో భారీగా కొనసాగుతున్నడంతో ప్రాజెక్టు పూర్తిస్థాయిలో 26 గేట్ల ను విడుదల చేయనున్న అధికారులు,జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు,కాగా ప్రస్తుత నీటిమట్టం 590 అడుగులకు చేరుకుంది,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం 312.0450,టీఎంసీల నీరు నిల్వ ఉంది,కుడి కాలువ ఎడమ కాలువ ను నీటిని నిలిపోవేశారు,జలాశయం ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 32,642,క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతుంది,నాగార్జునసాగర్ లో మొంథా తుఫాను కారణంగా మంగళవారం నుంచి బుధవారం సాయంత్రం వరకు ఎడతెరిపు లేకుండా వర్షం కురిసింది, పట్టణంలో భారీగా ఎదురుగాళ్లతో వాతావరణం చల్లగా మారింది మంగళవారం రాత్రి నుంచి బుధవారం సాయంత్రం వరకు భారీగా వర్షం నమోదయింది ఈ నేపథ్యంలో పట్టణ ప్రజలు ఇంటికే పరిమితమయ్యా కాలనీలలు నిర్మానుషంగా దర్శనమిచ్చాయి

## నేడు విద్యుత్ సరఫరా లో స్వల్ప అంతరాయం

త్రిపురారం, అక్టోబర్ 30. ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో త్రిపురారం టౌన్ కి విద్యుత్ సరఫరా చేసే 33/11 కేవీ నందు టౌన్ ఫీడర్ బ్రేకర్ మార్పిడి ఉన్నందున 31 ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం3:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ అ డావత్ బాలు తెలిపారు. గురువారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ స్థానిక సబ్ స్టేషన్ నందు 11 కెవి టౌన్ ఫీ డర్ బ్రేకర్ లో తరచూ సమస్యలు ఎదురవుతున్నందున మార్పిడి అవసరమని గుర్తించి అందుకు అవసరమైన పనులు చేపడుతున్నాం కదా అన్ని రకాల వినియోగదారులు విద్యుత్ సిబ్బంది, ఉద్యోగులు, అధికారులకు సహకరించాలన్నారు.

## రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి





*అనంతగిరి అక్టోబర్ 31 ప్రభాత వార్త :*

మొంథా తుఫాను ప్రభావంతో ఈదురు గాలులకు,భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి అన్నారు.మండల వ్యాప్తంగా ఆకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను ఆయన గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడగండ్ల వాన వల్ల పంట నష్టపోయిన రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.రైతులకు వెంటనే ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని కోరారు.వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్ట వివరాలను సేకరించాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం పంటలకు బీమా కల్పించలేదని పంటల భీమా ఉండి ఉంటే రైతులకు ఇంత నష్టం ఉండేది కాదని ఆయన పేర్కొన్నారు.రైతుబంధు రూపంలో కేసీఆర్ రైతులకు నేరుగా సహాయం చేశాడని కానీ రైతులను కాంగ్రెస్ మోసం చేసిందని విమర్శించారు.రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి కాంగ్రెస్ మాట తప్పిందని మండిపడ్డారు.కాంగ్రెస్ అసమర్థ పాలన వల్ల అకాల వర్షాలతో నేల వాలిన పంటపొలాలను అధికారులు పరిశీలించడం లేదని ఆరోపించారు. అధికారులను ప్రశ్నిస్తే ప్రభుత్వాన్ని ఆదేశాలు రాలేదని చెప్తున్నారు అన్నారు.రైతులు నష్టపోతుంటే ప్రభుత్వం అధికారులకు ఇప్పటివరకు ఆదేశాలు ఇవ్వకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేలు చెల్లించాలని సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కురిసిన వర్షానికి పంట నష్టపోయిన రైతులను క్షేత్రస్థాయిలో స్థానిక రైతులుబిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి తాను పరిశీలించి అధికారులకు విన్నవించినా ఎలాంటి ప్రయోజనం లేదని ఇక్కడ గెలిచిన ప్రజాప్రతినిధులు,అధికారులు రైతులను పట్టించుకునే స్థితిలో లేరని ఎద్దేవా చేశారు.నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించకపోతే బిఆర్ఎస్ పార్టీ పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

## వందలాది ఎకరాలలో వరి చేలు మునక.
## గిట్టుబాటు ధర పై రైతుల ఆందోళన.

*కోదాడ, అక్టోబర్ 30, ప్రభాతవార్త:*



మంగళవారం నుండి బుధవారం రాత్రి వరకు కురిసిన అకాల వర్షం కోదాడ నియోజకవర్గ పరిధిలోని రైతులకు తీరని వ్యధ ను మిగిల్చింది. తుఫానులు వచ్చిన ప్రతిసారి రైతులు తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్నారు. ఈ సంవత్సరంలో సాధారణ వర్షపాతం కంటే ఎక్కువ వర్షపాతం నమోదు కావడంతో పాటు తుఫాన్లు సంభవించడంతో రైతులు తమ పంటను నిర్వహించుకోవడంలో పలు ఇబ్బందులను ఎదుర్కొన్నారు. మంగళవారం నుండి ప్రారంభమైన మన్థా తుఫాన్ ఆంధ్ర ప్రాంతంలో తీరం దాటి దిశ మార్చుకొని తెలంగాణ వైపు ప్రయాణించి తెలంగాణ రైతాంగాన్ని కన్నీటి సంద్రంలో ముంచెత్తింది. కోదాడ మండల పరిధిలోని తొగరాయి, ఎర్రవరం, రామలక్ష్మీ మ్మపురం, బిఖ్యా తండా అనంతగిరి మండల పరిధిలోని అనంతగిరి, అమీనాబాద్ తదితర గ్రామాలతో పాటు నడిగూడెం చిలుకూరు మునగాల మండలాలలో వందలాది ఎకరాలు నీట మునిగినట్లు రైతులు తెలిపారు. వారం పది రోజులలో కోతలు ప్రారంభించవచ్చు అన్న సంతోషంలో ఉన్న రైతులు రెండు రోజులుగా కురిసిన అకాల వర్షంతో కుదేలైపోయారు. జూలై ఆగస్టు మాసాలలో కురిసిన వర్షాలకు వరి నాట్లు కొట్టకపోగా పొలాలలో ఇసుక మేట వేసి ఉంది. తదుపరి రైతులు తిరిగి నాట్లు వేసిన నేపద్యంలో పంట కోతకు వచ్చిన సమయంలో తిరిగి వర్షాలు కురవడం రైతుల ఆవేదనకు కారణమయ్యింది. సాధారణంగా ఎలాంటి ప్రతిబంధకాలు లేకుండా వరి కోతలు పూర్తి చేసినప్పుడు కొనుగోలు కేంద్ర ద్వారా విక్రయాలు జరిపినప్పుడు ధాన్యం నాణ్యత సరిగా లేదంటూ పలు కొర్రీలను పెట్టే మిల్లర్లు తడిచిన ధాన్యాన్ని తీసుకోవడంలో వెనుకంజ వేస్తారనేది నిర్వివాదాంశం. తడిచిన ధాన్యం నాణ్యతగా ఉండదంటూ ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర లభిస్తుందో లేదో అని రైతులు ఆందోళన చెందుతున్నారు. తడిచిన ధాన్యాన్ని సైతం తేమ తో సంబంధం లేకుండా మిల్లర్లు తీసుకునేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. పంట నష్టపోయిన రైతులందరికీ ప్రభుత్వం నష్టపరిహారాన్ని అందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## చదువు పూర్తికి భరోసా ఇచ్చిన కెటిఆర్

*కొండమల్లేపల్లి,30అక్టోబర్,ప్రభాతవార్త:*



కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఎస్సీ కాలనీకి చెందిన అందుగుల వెంకటయ్య సైదమ్మల కుమార్తెలు తేజశ్రీ, ప్రవళికలు నీట్ ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించి మెడికల్ కళాశాలలో సీటు పొందారు.కాగా ప్రవళిక మల్లారెడ్డి మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ 4వ సంవత్సరం చదువుతుండగా ఫీజుకట్టలేక చదువు ఆగిపోయేపరిస్థితి ఉంది.అదేవిదంగా తేజశ్రీ మెడికల్ కాలేజీలో చేరడానికి ఫీజు కట్టలేక కూలీ పనులకు వెళుతుంది.ఈ క్రమంలో వారి ఆర్థిక పరిస్థితి,చదువులు కొనసాగించలేక వారు పడుతున్న ఇబ్బందులను నాంపల్లి మండల ప్రభుత్వ ఉపాధ్యాయుడు,సామాజిక కార్యకర్త గురిజ మహేష్ సోషల్ మీడియా ట్విట్టర్‌లో టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌కు వివరించారు.వెంటనే స్పందించిన కెటిఆర్ వారి చదువులు కొనసాగించడానికి రూ.ఒక లక్ష,23వేలు కాలేజి ఫీజుతోపాటు హాస్టల్ ఫీజ్‌కోసం రూ.లక్ష 80వేలు విద్యార్థినిలకుఅందించారు.వారు ఎంబిబిఎస్ పూర్తి చేసి డాక్టర్లు అయ్యేవరకు ఆర్థిక సహకారం అందిస్తామని కెటిఆర్ హామీ ఇచ్చినట్లు విద్యార్థినిలు తెలిపారు.బాగా చదువుకుని డాక్టర్లుగా నిరుపేదలకు వైద్య సేవలను అందించాలని కెటిఆర్ అన్నారని తెలిపారు.కాగా ప్రభుత్వ ఉపాధ్యాయుడు గురిజ మహేష్ వారి పరిస్థితిని వివరించి పలువురిద్వారా ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్,విద్యార్థినిల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన బాలునాయక్

*కొండమల్లేపల్లి,30అక్టోబర్,ప్రభాతవార్త:*

మొంథా తుఫాన్ ప్రభావంతో భారీగా కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను ఎమ్మెల్యే బాలునాయక్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కొండమల్లేపల్లి ఎస్సీ కాలనీ,గౌరికుంటతండాలలో అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పర్యటించి పరిస్థితిని సమీక్షించారు.ముంపుప్రాంతాల ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడారు.దెబ్బతిన్న పంట పొలాలు,విద్యుత్,ఇళ్ల రహదారుల పరిస్థితిని చూసి తక్షణ ఉపశమన



చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ సహాయం త్వరితగతిన అందేలా చూసుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ తుఫాన్ ప్రభావానికి గురైన ప్రాంతాలు,ప్రజల సమస్యలు,సదుపాయాల,మౌలిక వసతులపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆధికారులను ఆదేశించినట్లు తెలిపారు.ప్రస్తుతం కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,విద్యుత్,వరద ప్రాంతాలలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.తెగిన విద్యుత్ వైర్లు,తదిర సమస్యలను వెంటనే సంబంధిత అధికారులకు తెలపాలని అన్నారు.ప్రభుత్వం ప్రజల పక్షాన ఉందని,ప్రతి బాధిత కుటుంబానికి పునరావాసం,సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంటన సంబంధిత అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

## సమస్యలపై ఎమ్మెల్యే సమీక్ష సమావేశం

*కొండమల్లేపల్లి,30అక్టోబర్,ప్రభాతవార్త:*



ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నియోజకవర్గంలో అనేక ప్రాంతాలు ముంపు బారినపడ్డాయి. గ్రామాలు,వ్యవసాయ భూముల, రహదారులు మౌలిక సదుపాయాలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ నియోజకవర్గంలో పలు ప్రాంతాలను గురువారం సంబంధిత అధికారులలతో కలిసి పర్యటించారు.అనంతరం ఆయన ఆర్డీవో రమణారెడ్డి ఆధ్వర్యంలో దేవరకొండ ఆర్డీవో కార్యాలయంలో వివిద శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.నష్టాలపై సమగ్ర వివరాలను అడిగి తెలుసుకున్నారు.త్వరితగతిన సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు .బాధితులకు అవసరమై త్రాగునీరు, వైద్యం, ఆహారం అందేలా చూడాలని ఆదేశించారు. ముంపుప్రాంతాలలో దెబ్బతిన్న రోడ్లు,కల్వర్లు, వంతెనలను గుర్తించి శాశ్వత పరిష్కార మార్గాలకు తీసుకోవల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు.అదేవిదంగా విద్యుత్ సమస్యలులేకుండా,విద్యుత్ ప్రమాదాలు జరుగుకుండ చూడాలని అధికారులకు సూచించారు.నియోజకవర్గ వ్యాప్తంగాజరిగిన నష్టాన్ని సమగ్రంగా అచనావేసి జిల్లాకు పంపాలని ఆదేశించారు.వర్షాల కారణంగా నిలిచిపోయిన అభివృద్ధి పనులను వేగంగా పునఃప్రారంభించాలని అన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటి చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, ముక్కమల్ల వెంకటయ్యగౌడ్,ఆర్డీవో రమణారెడ్డి, పాల్గొన్నారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి



*చండూరు,30అక్టోబర్,ప్రభాతవార్త:*

చండూరు మాజీ సర్పంచ్ కలిమికొండ పారిజాత జనార్ధన్ కుమారుడి వివాహం గురువారం హైద్రాబాద్ నాగోల్‌లోని నవ కన్వెన్షన్ హాల్‌లో జరిగింది.ఈ వివాహ వేడుకల్లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు కావాలి ఆంజనేయులు,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్,కారింగు రామ్మూర్తి,మంచుకొండ సంజయ్,కడారి లక్ష్మణ్ యాదవ్,కల్లెట్ల మారయ్య,కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ గంట సత్యం,మహ్మద్ గని,తదితరులు పాల్గొన్నారు.

## చట్టప్రకారం దత్తత తీసుకోవాలి.

*చండూరు రూరల్,30అక్టోబర్,ప్రభాతవార్త:*



అక్రమంగా శిశువులను దత్తతీసుకోవడం, విక్రయించడం నేరమని,చట్టపరంగా శిక్ష పడుతుందని ఐసిడిఎస్ సిడిపివో లావణ్యకుమారి హెచ్చరించారు.శిశు విక్రయాలు జరుగకుండా గురువారం మండలంలోని కోటయ్యగూడెం గ్రామంలో ఆమె సందర్శన చేసి ప్రజలకు అవగాహన కల్పించారు.అక్రమ దత్తత గురించి,వాటివల్ల కలిగే కఠిన చర్యల గురించి వివరించారు.ఎవరైనా దత్తత తీసుకోవాలనుకుంటే చట్టప్రకారం తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ యాదమ్మ,అంగన్వాడీ టీచర్ సునీత,తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

*చండూరు రూరల్,30అక్టోబర్,ప్రభాతవార్త:*



చండూరు మండలంలోగల బోడంగిపర్తి గ్రామంలో నెలకొని ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామివారి 22వ వార్షిక బ్రహ్మోత్సవాలను అంగరగ వైభవంగా నిర్వహిస్తున్నారు.ఈ వేడుకల్లో బాగంగా కార్తీక శుద్ధ నమ గురువారం ధ్వజ కుంభ ఆరాధన,అగ్నిప్రతిష్ట,గరుడ హోమం, బలిహరణ, సుదర్శనహోమం,ఆరగింపు తదితర కర్యక్రమాల అత్యంత వైభవంగా నిర్వహించారు.బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం స్వామివారి కళ్యాణం నిర్వహించబడుతుందని,కళ్యాణం అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని,ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని దేవాలయ చైర్మన్ మంచికంటి వెంకటరమణ తెలిపారు.ఈ కార్యక్రమలో ఆచార్య నరసింహాచార్యులు,అర్చకులు బ్రిజేష్ శుక్ల ,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా జాతీయ ఐక్యతా పాదయాత్రలు



*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:*

జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకొని సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంలో దేశవ్యాప్తంగా సర్దార్!!150 యూనిటీ మార్చ్ కార్యక్రమాన్ని కేంద్ర యువజన వ్యవహారాలు , క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో, మై భారత్ నేషనల్ సర్వీస్ స్కీమ్ సహకారంతో ప్రారంభిస్తున్నట్లు రాజ్యసభ సభ్యులు డా. భగవత్ కరద్ తెలిపారు.డా. భగవత్ కరద్ మాట్లాడుతూసర్దార్ వల్లభభాయ్ పటేల్ ఆధునిక భారత సమైక్యతకు సంకేతమని,ఆయన ఆలోచనలను, విలువలను యువతలో నింపడం ద్వారా వికసిత్ భారత్ 2047' లక్ష్య సాధనకు పునాది వేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమం నేటి నవంబర్ 25 వరకు దేశవ్యాప్తంగా జరుగుతుందన్నా రు.ప్రతి జిల్లాలో 3 రోజులపాటు పాదయాత్రలు నిర్వహించబడతాయన్నా రు.పాదయాత్రలలో సర్దార్ పటేల్ చిత్రాలు, జాతీయ పతాకాలు, స్లోగన్లతో కూడిన పోస్టర్లు, బోర్డులు ప్రదర్శించబడ తాయన్నా రు.జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కోర్ కమిటీ, కోఆర్డినేషన్ కమిటీలు ఏర్పాటయ్యాయని, ఇందులో యూత్ ఆఫీసర్ గంటా రాజేష్, జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి ధనంజయులు, ఇంటర్మీడియట్ విద్యాధికారి రమణి, పౌర సంబంధాల అధికారి అరుంధతి తదితరులు సభ్యులుగా ఉన్నారని తెలిపారు. స్కూల్స్, కాలేజీల్లో డిబేట్, ఎస్సే, పోస్టర్, క్విజ్ పోటీలు నిర్వహిస్తారన్నారు. ఈ యూనిటీ మార్చ్ ద్వారా యువతలో ఐక్యత, క్రమశిక్షణ, జాతీయ భావన బలపడుతుందని,ప్రతి పౌరుడు సర్దార్ పటేల్ స్ఫూర్తిని స్మరించుకోవాలన్నారు.కార్యక్రమం విజయవంతం కోసం జిల్లా యంత్రాంగం అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు.

## డి ఈ కి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపిన శెట్టి

*ఖమ్మం అర్బన్ అట్టర్ 30 (ప్రభాతవార్త )*

ఆర్ డబ్ల్యూ ఎస్ లో డి ఈ గా ఉన్నతమైన బాధ్యతలను నిర్వహించి గురువారం పదవి విరమణ పొందుతున్న తెడ్డు అర్జున్ రావుని కాంగ్రెస్ సీనియర్ నాయకులు శెట్టి రంగారావు శాలవతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా డిపార్ట్మెంట్ కు సంబంధించిన ఏ ఈ లు టి.శ్రీనివాస్,వి.రాకేష్,డి చైతన్య తదితరులు పాల్గొన్నారు. శెట్టి మాట్లాడుతూ.. ఉద్యోగ బాధ్యతలలో అలుపు లేకుండ నిర్వహించిన అర్జునరావు నేటి నుండి ప్రశాంతమైన జీవితం గడపాలని మనస్పూర్తిగా కోరారు.

## వైద్య సేవ వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలి

### ప్రైవేటు ఆసుపత్రి యాజమాన్యాల పూర్తి వివరాలు సేకరించాలి

*ఖమ్మం వైద్య విభాగం,అక్టోబర్ 30 (ప్రభాతవార్త )*

ప్రైవేట్ హాస్పిటల్లో వైద్య సేవలు ఆన్లైన్లో నమోదు చేయాలని, ఆసుపత్రి యాజమాన్యాల పూర్తి వివరాలు సేకరించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి అన్నారు. గురువారం స్థానిక జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఛాంబర్ లో జిల్లా ప్రోగ్రాం అధికారులతో ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ప్లాట్ఫామ్(ఐ.హెచ్.ఐ.పి.) పై డి.ఎం.హెచ్.ఓ. డా. బి. కళావతి బాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.కమీషనర్, వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, మరియు డైరెక్టర్ ఆఫ్ హెల్త్ వారి ఆదేశానుసారం జిల్లా లో వైద్య ఆరోగ్యాశాఖ ద్వారా అందుతున్న సేవలు ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేస్తున్నప్పటికినీ జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల ద్వారా లబ్దిదారుల వివరాలు, లభిస్తున్న సేవలు కూడా ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేయాలనీ, ప్రైవేట్ ఆసుపత్రుల. మెనేజింగ్ డైరెక్టర్ ల డాటాను సేకరించాలని, అందుకుగాను ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వాహకులు, ఓనర్లు, మేనేజింగ్ డైరెక్టర్ వివరాలు పేరు, కాంటాక్ట్ నంబర్, ఆధార్, మెయిల్ ఐ. డి, పుట్టినతేది మొదలైన వివరాలు అందించాలని, అలాగే లాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్ట్ ల వివరాలను కూడా గూగుల్ స్ప్రెడ్ షీట్ లో వెంటనే నమోదు చేయాలని, కాబట్టి ప్రైవేట్ ఆసుపత్రుల మేనేజింగ్ డైరెక్టర్ లు ఆరోగ్య నిర్వహణ సమాచార వ్యవస్థ లో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బందికి సహరించి వివరాలు పంపించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. బి. కళావతి బాయి తెలిపారు.సమీక్షలో జిల్లా అదనపు డి.ఎం.హెచ్.ఓ. డా. వెంకటరమణ, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డా. చందు నాయక్, జిల్లా మాస్ మీడియా అధికారి వి. సుబ్రహ్మణ్యం, స్టాటస్టికల్ ఆఫీసర్ నవీన్ కుమార్, డి.ఎస్.ఓ.వేణు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి

*చిలుకూరు, అక్టోబర్ 30, ప్రభాతవా*

గ్రత రెండు రోజులుగా కురుస్తున్న ముంత తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకొని నష్టపరిహారం అందించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కోణంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మండల కేంద్రంలో సిపిఐ గ్రామ కార్యదర్శి సిలువేరు ఆంజనేయులు కూతురు వివాహ వేడుకల్లో పాల్గొన్న అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాలలో మొంత తుఫాను ప్రభావం ఎక్కువగా ఉందని, ప్రభుత్వం పంట నష్టం అంచనా వేసి తక్షణమే రైతులకు నష్టపరిహారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్, సిపిఐ మండల కార్యదర్శి మండల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి : సిపిఐ రాష్ట్ర కార్యదర్శి



*చిలుకూరు, అక్టోబర్ 30, ప్రభాతవా*

గ్రత రెండు రోజులుగా కురుస్తున్న ముంత తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకొని నష్టపరిహారం అందించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కోణంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మండల కేంద్రంలో సిపిఐ గ్రామ కార్యదర్శి సిలువేరు ఆంజనేయులు కూతురు వివాహ వేడుకల్లో పాల్గొన్న అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాలలో మొంత తుఫాను ప్రభావం ఎక్కువగా ఉందని, ప్రభుత్వం పంట నష్టం అంచనా వేసి తక్షణమే రైతులకు నష్టపరిహారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్, సిపిఐ మండల కార్యదర్శి మండల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరులకు కొవ్వొత్తుల నివాళి



*అడ్డగూడూరు,అక్టోబర్ 30 ప్రభాతవార్త:*

ఈనెల 21పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా విధి నిర్వహణలో అమరులైన పోలీసులకు అడ్డగూడూరు ఎస్ఐ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పట్టణ కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి పోలీస్ అమరుల త్యాగాలను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోలీసు అమరవీరుల స్మారక ఉత్సవాలు

*రామన్నపేట, అక్టోబర్ 30 ప్రభాతవార్త*



పోలీసు అమరవీరుల స్మారక ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రంలో గురువారం పోలీసులు క్యాండిల్ ర్యాలీని సుభాష్ సెంటర్లో ప్రారంభించి స్థానిక ప్రభుత్వ హాస్పటల్ వరకు చేపట్టారు. ప్రజలకు పోలీసు అమరవీరులు చేసిన సేవలు గురించి వారు చేసిన త్యాగాన్ని ఈ సందర్భంగా ఎస్సై నాగరాజు వివరించారు. పోలీసు వారికి ప్రజలకు మంచి సత్సంబంధాలు ఉండాలని ఆయన తెలిపారు. వారి వెంట ఏ ఎస్ ఐ సురేందర్ హెడ్ కానిస్టేబుల్ ప్రవీణ్ డి స్వామి లింగస్వామి రవి కృష్ణమూర్తి లతోపాటు పలు పార్టీల నాయకులు ఎండి జమీరుద్దీన్ సత్యనారాయణ కందుల హనుమంతు మధుకర్ రెడ్డి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు





## శిశు విక్రయాలు చట్టరీత్యా నేరం



*డిండి, అక్టోబర్ 30, ప్రభాతవార్త,*

శిశు విక్రయాలు ఒక తీవ్రమైన నేరమని.. ఇది శిశువుల హక్కు లను ఉల్లంఘిస్తుందని డిండి ఐసీడీఎస్ సూపర్వైజర్ రమణ అన్నారు. డిండి మండలంలోని కందుకూరు సెక్టార్ లోని సింగరాజుపల్లి అంగన్వాడి కేంద్రాన్ని గురువారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎవరైనా శిశువులను విక్రయించేందుకు ప్రయతించినా విక్రయించినట్లు తెలిసినా చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం శిశు విక్రయాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టిచర్ వి. మంగ, గర్భవతులు, బాలింతలు తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## అయ్యప్ప సన్నిధిలో 24వ రోజు అన్నదానం

*అనంతగిరి అక్టోబర్ 30 ప్రభాత వార్త:*



తెలంగాణ శబరిమలగా పేరుగాంచిన శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి సన్నిధిలో నిర్వహించిన అన్నదానం 24వ రోజు కొనసాగింది.కోదాడకు చెందిన సాయి జ్యోతి టెంట్ హౌస్ నిర్వాహకులు కొల్లాపూర్ కాంతారావు ఇందిరా దంపతులు దాతలుగా అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. సుమారు 620 మంది అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములు భిక్ష సేకరించారని ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు తెలిపారు. అయ్యప్ప స్వామి మాల ధారణ చేసిన స్వాములు నిచ్చన్నదానాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కొండపల్లి కిషన్ రావు,గాదం శ్రీను,పాలిక నరసింహారావు,ఐ వెంకటేశ్వర్లు,కొమెర వెంకన్న,చింతకుంట రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శిశు విక్రయాలు చట్టరీత్యా నేరం

*నిడమనూరు ప్రభాతవార్త అక్టోబర్30*

మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రం 4వ సెంటర్లో గురువారంఅంగన్వాడి సూపర్వైజర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ శిశువిక్రయాలు చట్టరీత్య నేరమని అన్నారు. మొదట పాప పుట్టి రెండవసారి గర్భిణీ స్త్రీ గా ఉన్న లబ్ధిదారులనుగిబీళి తల్లులు మరియు బాలింతలు అవగాహన సదస్సులో శిశు విక్రయాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. అనేక రకాల శిశువిక్రయాల గురించి అవగాహన సదస్సులో తెలపడం జరిగింది. ఎవరైనా శిశువిక్రియల గురించి ప్రేరేపించిన సహకరించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటారని ఆమె. అన్నారు విక్రయనేరానికి జె జె యాక్ట్ 2015 సెక్షన్ 80,81 ప్రకారం చట్ట విరుద్ధంగా పిల్లల ను పెంచుకోవడం నేరమని చట్ట విరుద్ధంగా పిల్లల్ని దత్తత ఇచ్చిన తీసుకున్నవారికి మూడు నుండి ఐదు సంవత్సరాల వరకు జైలు శిక్ష పడుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లులు. అంగన్వాడి టీచర్ రాజేశ్వరి, పద్మజ, వహీదా, ఝాన్సీ అలివేలు, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాను ఎఫెక్ట్ తో ఆర్ అండ్ బి రోడ్లు 334 లోకేషన్స్ లో 230 కి.మీ దెబ్బతిన్నాయి

*నల్గొండ .ప్రభాతవార్త .అక్టోబర్ 30*

హైదరాబాద్ లోనిమినిస్టర్ క్వార్టర్స్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిరోడ్లు భవనాల శాఖ పూర్తి అప్రమత్తంగా ఉన్నదిప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాం..దెబ్బతిన్న,కోతకు గురైన రోడ్లు,బ్రిడ్జిలు, కాజ్ వే ల తాత్కాలిక పునరుద్ధరణకు సుమారు 7కోట్లు,శాశ్వత పునరుద్ధరణకు 225 కోట్ల వరకు ఖర్చు అవుతుందనీ అధికారులు అంచనాలు రూపొందించారు.తుపాన్ వల్ల అకాల వర్షాలతో ఉమ్మడి నల్గొండ వ్యాప్తంగా రైతులు తీవ్రంగా నష్టపోయారువరి,పత్తి పంటలు పెద్ద ఎత్తున దెబ్బతిన్నాయి.వరి ధాన్యం సుమారు 2లక్షల మెట్రిక్ టన్నులు ఐకెపి సెంటర్లో ఉన్నదిమన ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వంతడిసిన ధాన్యాన్ని కూడా కొని వెంటనే మిల్లులకు తరలించేలా ముఖ్యమంత్రి ,సివిల్ సప్లై మినిస్టర్ చొరవ



చూపాలిసేకరించిన ధాన్యం వెంటనే మిల్లులకు తరలించేలా..మిల్లర్లు వెంటనే ఆ ధాన్యాన్ని తీసుకునేలా చూడండి..పత్తి తేమ శాతానికి సంబంధించి ఇప్పటికే సీసీఐ చైర్మన్ లలిత్ కుమార్ గుప్తా ను ముంబై వెళ్లి మరి కలసి రైతుల పక్షాన ప్రత్యేక విజ్ఞప్తి చేశాను..తేమ శాతంలో సడలింపులు ఇచ్చి తెలంగాణ పత్తి రైతులను ఆదుకోవాలని కోరాను అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన ఉమ్మడి నల్గొండ జిల్లా రైతాంగం పై ప్రత్యేక దృష్టి సారించి వారిని ఆదుకోవాలని ముఖ్యమంత్రి కి రిక్వెస్ట్ చేస్తున్న" అని మంత్రి అన్నారు.

## ఈనెల 27 నుండి కంట్రోల్ రూమ్ ఏర్పాట్లు

*నల్గొండ .ప్రతినిధి .ప్రభాత వార్త అక్టోబర్ 30*

గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు,జిల్లా అధికారులతో మొంథా తుఫాను ప్రభావం సహాయక చర్యలు, తదితర పై అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడ ు తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా, డివిజన్,మండల, గ్రామస్థాయి అధికారులు, సిబ్బంది తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు,ప్రజలకు అందుబాటులో ఉండాలని, అనుమతి లేకుండా ఎవరు సెలవుపై వెళ్లకూడదని,విధులకు గైర్హాజరు కావద్దని, వారి కార్య స్థానాలలోనే ఉండాలని చెప్పారు. వర్షాలు,సంబంధిత సమాచారానికై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ



కంట్రోల్ రూమ్ 24 గంటలు పని చేస్తున్నదని, వర్షాలకు సంబంధించి కంట్రోల్ రూమ్ లోని ఫోన్ నెంబర్ 1800 425 1442 నంబర్ కు సమాచారం అందించాలని తెలిపారు. జిల్లా అధికారులతో పాటు, డివిజన్, మండల క్షేత్రస్థాయిలో అందరు అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలి. ఎవరికి ఎలాంటి సెలవులు ఇవ్వడం జరగదు, నిరక్ష ్యంగా వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆదేశించారు. కంట్రోల్ రూమ్ లో ముఖ్యమైన శాఖల అధికారులు వారి సిబ్బందిని ఏర్పాటు చేయాలి. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా అధికారులు ఉన్నారు.

## సైకిల్ ర్యాలీనీ ప్రారంభించిన ఎస్పీ శరత్ చంద్ర పవార్

*నల్గొండ .ప్రభాతవార్త. అక్టోబర్ 30*

అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా పట్టణ కేంద్రంలోని యన్.జి కళాశాల నుండి జిల్లా ఎస్పీ సైకిల్ ర్యాలీ ప్రారంభించి ర్యాలీలో పాల్గొని రామగిరి మీదుగా క్లాక్ టవర్ వరకు పోలీసు సిబ్బంది,పట్టణ యువకులు, విద్యార్థులతో కలిసి అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ......పోలీస్ విధి నిర్వహణలో అమరులైన అమరవీరుల త్యాగాలు గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21ప్లాగ్ డే నిర్వహిస్తున్నామనీ, వారి త్యాగాల గుర్తుగా అమరవీరుల వారోత్సవాలు జరుపుకుంటున్నా ము .దీనిలో భాగంగా ఈ రోజు పట్టణ కేంద్రంలో పోలీస్ అమరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో విధి నిర్వహణలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అమరులైన వారి ఆత్మ శాంతి కలగాలని



. జిల్లా పోలీస్ ప్రజా రక్షణే ధ్యేయంగా రాత్రనక, పగలనక అనుక్షణం శాంతి భద్రతల పరిరక్షణలో నిరంతరం కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్,నల్లగొండ డిఎస్పి శివరాంరెడ్డి, ఏఆర్ డిఎస్పి శ్రీనివాసులు, సిఐలు రాఘవరావు, రాజశేఖర్ రెడ్డి,మహా లక్ష్మయ్య శ్రీను నాయక్ ఆర్ ఐ లు సంతోష్, శ్రీను,సూరప్ప నాయుడు, హరిబాబు ఎస్సైలు సైదులు, శంకర్, గోపాల్ రావు,వీరబాబు, శ్రావణి,మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజ్ రీయింబర్స్మెంట్ విడుదల చేయకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెదించుతాం

*..నల్గొండ. ప్రభాతవార్త .అక్టోబర్ 30.*

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు లో బాగం గా నల్లగొండ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు,బెటెక్, డీగ్రీ కళాశాల లు మెడికల్ కాలేజీ లు బంద్ నిర్వహించడం జరిగింది.అనంతరం ఠీసీ। జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మం పాటి శంకర్,దీస్ట్రీ। నల్లగొండ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్.. మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు తాము అధికారంలోకి వస్తే స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ సకాలంలో విడుదల చేస్తామని చెప్పి న ముఖ్యమంత్రి మాటలు కోటలు దాడుతున్నాయి తప్ప ఆచరణ గడప దాటడం లేదని అన్నారు. రాష్ట్రంలో స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ విద్యార్థులను అనేక ఇబ్బందులకు గురి చేస్తుంటే స్వయంగా ప్రైవేట్ కళాశాల యజమాన్యాలు కళాశాలలో నడపలేమంటూ తెలంగాణ రాష్ట్రంలో సమ్మెబాట పడుతుంటే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిద్రపోతుందా అని ప్రశ్నించారు. ప్రజాధనాన్ని లూటీ చేస్తూ విద్యార్థుల ఇవ్వవలసిన స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వకుండా స్కాలర్షిప్ ఫీజ్ వీయంబర్స్మెంట్ అడుగుతున్న కళాశాలలపై విజిలెన్స్ దాడులు చేపట్టడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుచేటు అన్నారు. విద్యార్థుల పక్షాన గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించడం దుర్మార్గమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులు ముందుకు పోవాలంటే స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వేల కోట్ల రూపాయలు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు ఉన్నాయి తప్ప తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క ఎమ్మెల్యే జీతమైనా కనీసం ఒక నెల పెండింగ్లో ఉందాముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ ,బీసీ, పేద మధ్యతరగతి విద్యార్థులు కేవలం స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ అడుగుతున్నారు తప్ప రేవంత్ రెడ్డి క్యాబినెట్లో మినిస్టర్ పోస్టు గాని అసెంబ్లీలో సీటు గాని మా విద్యార్థులు అడగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు... తక్షణమే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజ్ రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులను కూడగట్టి కాంగ్రెస్ ప్రభుత్వం పై చావు రేవో తెలుసుకుంటామని విద్యార్థులతో పెట్టుకుంటే ప్రభుత్వం పునాదులు కదులుతాయి అన్న సత్యాన్ని మర్చిపోవద్దు అని హెచ్చరించారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయకుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర విద్యా సంస్థల బంద్ కు బిసి రాజ్యాధికారం విద్యా ర్థి సంఘ నాయకులు మారం సతీష్,గడగోజు విజయ్ మద్దతు తెలియజేయడం జరిగింది.బిసి రిజర్వేషన్ ల పేరుతో కాలయాపన చేస్తూ ఇటు విద్యార్థుల ను,మరియు బిసి లను రేవంత్ రెడ్డి సర్కార్ మోసం చేస్తుందని చెప్పారు. స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయకుంటే అన్ని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రంలో సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో దీస్ట్రీ।జిల్లా ఉపాధ్యక్షుడు గుండాల నరేష్,బండి మహేష్,నల్లగొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం.ఏ.సైఫ్,మారుపాక కిరణ్, నవదీప్ రియాజ్, సాయి,సాయి వేంకట్ ,ఆదిల్,చైతు వేణు, వరుణ్, కార్తీక్,సంపత్, తదితరులు పాల్గొన్నారు



## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి,

*అక్టోబర్ 30 ప్రభాత వార్త తిప్పర్తి*



తిప్పర్తి మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్లు,లారీల ఏర్పాటులో నిరక్ష ్యం వహించినందుకు గాను ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జికి షోకాజ్ నోటీస్ జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. గురువారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్ర ప తో కలిసి తిప్పర్తి మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనకి చేశారు . తుఫాను కారణంగా గత రెండు, మూడు రోజులు గా వర్షం వల్ల కొనుగోలు కేంద్రం లోని ధాన్యం తడిసిపోయింది. కొంత మంది రైతులనుండి ధాన్యం కొన్నప్పటికి సకాలంలో లారీ రాకపోవటం ,టార్పాలిన్లు లేకపోవడంతో ధాన్యం తడిసి పోయింది.సెంటర్ ఇన్చార్జి తమకు టార్పాలిన్లు ఇవ్వలేదని, కొన్న ధాన్యాన్ని తరలించేందుకు లారీలు ఏర్పాటు చేయలేదని రైతులు జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసారు. ఈ విషయంపై ఆగ్రహించిన కలెక్టర్ కొనుగోలు కేంద్రం నిర్వహణలో నిరక్ష ్యం వహించినందుకుగాను కేంద్రం ఇంచార్జ్ కి షో కాజ్ నోటీస్ జారీ చేయాలని ఆదేశించారు. ధాన్యంకొనుగోలు కేంద్రాల పట్ల నిరక్ష ్యంగా ఉండవద్దని, దీనివల్ల ధాన్యం తడిసిపోయి రైతులు ఇబ్బందులు పడతారని, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉంటే వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని, నిరక్ష ్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి , డి ఎస్ ఓ వెంకటేష్,పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ ,మార్కెటింగ్ ఏడి ఛాయాదేవి, డిసిసిబి డైరెక్టర్ సంపత్ రెడ్డి ఉన్నారు.

## ఎంత సేవ చేసినా కన్న ఊరి ఋణం తీర్చుకోలేను

:ఎన్ఆర్ఐ దేవిరెడ్డి వీరేందర్ రెడ్డిమునిపంపులలో ముగిసిన ఉచిత కంటి పొర చికిత్స శిభిరం



*రామన్నపేట, అక్టోబర్ 30 .ప్రభాతవార్త.*

ఎంత సేవ చేసిన జన్మనిచ్చిన ఋణం తీర్చుకోలేమని మునిపంపుల ఉచిత కంటి పొర చికిత్స శిభిరం నిర్వాహకులు దేవిరెడ్డి వీరేందర్ రెడ్డి (ఎన్ఆర్ఐ) అన్నారు. మునిపంపుల గ్రామంలో మాజీ సర్పంచ్ దేవిరెడ్డి రాంరెడ్డి జ్ఞాపకార్థం భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రంలో శంకర నేత్రలయ చెన్నై డాక్టర్లతో 22వ తేదీ నుండి ప్రారంభమైన ఉచిత కంటిపొర చికిత్స శిభిరం గురువారం రోజు ముగిసింది. శిభిరం ముగింపు సందర్భంగా ఆపరేషన్ చేసుకున్న వారితో ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమంలో శిభిరం నిర్వాహకులు మాట్లాడుతూ ఈ ఉచిత కంటి పొర చికిత్స శిభిరంలో మొత్తం 2560 మంది ఓపీ నమోదు చేసుకోగా 2119 మందికి ఉచిత కంటి అద్దాల పంపిణి చేసినట్లు, 122మందికి కంటి ఆపరేషన్ జరిగిందని, 211మందిని చెన్నై లో శంకర నెత్రాలాయకు ఎంపిక చేసినట్లు వారు వారు తెలిపారు. .పది రోజుల పాటు సేవాలందించిన వాలంటీర్ల సేవలు మరువలేనివి దేవిరెడ్డి వీరేందర్ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటిపొర చికిత్స శిభిరంలో గ్రామంలోని యువత భగత్ సింగ్ విజ్ఞానకేంద్రం మరియు భీమ్ ఫాలోవర్స్ వారు 50 మంది స్వచ్చందంగా పది రోజులపాటు గ్రామ గ్రామన తిరిగి ప్రచారం నిర్వహించి 20 గ్రామాల నుండి వచ్చిన వారికి పరీక్షలు చేయించి ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేసి భోజనాలు, వసతులు ఏర్పాటు చేశారని వీరేందర్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు కో ఆర్డినేటర్ తొలుపునూరి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమలో మాజీ సర్పంచ్ దేవిరెడ్డి సావిత్రమ్మ, దేవిరెడ్డి పద్మ, సమన్వయ కర్తలు బొడ్డుపల్లి వెంకటేశం, శంకర నేత్రలయ కోఆర్డినేటర్ భాను ప్రకాష్,అ ఖిల పక్ష నాయకులు మన్నెం పద్మారెడ్డి, తాళ్లపల్లి జితేందర్, కట్ట యాదయ్య,గంటెపాక శివ కుమార్,ఉయ్యాల నర్సింహా,ఉడుతల శ్రీనివాస్,తొలుపునూరి శ్రీనివాస్, గాదె కృష్ణ,బూడిద బిక్షం,చింత గిరి బాబు, తుర్కపల్లి నరేష్, యాదాసు అరుణ్,అజయ్,బత్తిని సందీప్ పాల్గొన్నారు.

## గర్భాశయ, రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ పై అవగాహన సదస్సు

*బీబీనగర్, అక్టోబర్ 30 ప్రభాతవార్త:*



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని ఎయిమ్స్ లోని నర్సింగ్ కాలేజ్, ఈకో ఇండియా సహకారంతో నర్సింగ్ నిపుణుల కోసం గర్భాశయ, రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ సంరక్షణపై అవగాహన సదస్సును ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ అమిత అగర్వాల్ గురువారం ప్రారంభించారు. దేశవ్యాప్తంగా నర్సులను డిజిటల్ లెర్నింగ్, ప్రొఫెషనల్ మెంటర్షిప్ ద్వారా సాధికారత సాధించే దిశగా ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్



ఏఎస్ శుభ్రత సదస్సు యొక్క ప్రయోజనాలను తెలిపారు. తమిళనాడులోని కాంచీపురం లోని ఏ ఏ ఆర్ సి సి లోని ఇండియన్ సొసైటీ ఆఫ్ సర్జికల్ అంకాలజీ వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సుబ్బయ్య షణ్ముగం రొమ్ము క్యాన్సర్ పై ప్రసంగించారు. గర్భాశయ రొమ్ము క్యాన్సర్ల ప్రారంభ దశలోనే రోగనిర్ధారణ స్క్రీనింగ్ నిర్వహణలో సామర్థ్య నిర్మాణపై సమాజ అవగాహన నివారణ రోగి కేంద్రీకృత సమక్షంలో నర్సింగ్ నిపుణుల కీలకపాత్రను ఈ సదస్సులో ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సంస్థలో పని చేస్తున్న హైదరాబాద్ ప్రాంతం నుండి 300 మందికి పైగా నర్సింగ్ అధికారులు అధ్యాపకులు 14 వారాల పాటు ఈ సదస్సులో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ డీన్ డాక్టర్ నితిన్ జాన్, ప్రొఫెసర్ డాక్టర్ లతా, ఈకో ఇండియా ప్రతినిధులు, ఎయిమ్స్ బృందం పాల్గొన్నారు.




## నీట మునిగిన పంటలను పరిశీలించిన బీజేపీ నాయకులు

*అడ్డగూడూరు, అక్టోబర్ 30 ప్రభాత వార్త:*

మొంథా తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాల వల్ల మండల కేంద్రంలో నీట మునిగిన వరి, పత్తి పంటలను మండల బీజేపీ నాయకులు గురువారం పరిశీలించారు. మండలంలోని సుమారు 2వేల ఎకరాల వరి, పత్తి పంట నష్టపోయిందని, ప్రభుత్వం తక్షణమే పంటలు నష్టపోయిన రైతులను గుర్తించి ఎకరాకు రూ.30 వేల నష్టపరిహారం ఇవ్వాలని బిజెపి మండల అధ్యక్షుడు ననుబోతు సైదులు డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యాన్ని వెంటనే కాంటాలు వేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోకన్వీనర్ కూరాకుల వెంకటేశ్వర్లు, స్థానిక సంస్థల కన్వీనర్ సోమిరెడ్డి నర్సిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు దేశబోయిన నాగరాజు, ప్రధాన కార్యదర్శి లింగాల నరసింహ గౌడ్, మండల కోశాధికారి మరాటి కుమారస్వామి, బూత్ అధ్యక్షులు కూరాకుల యాదగిరి, నిమ్మల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరద ఉధృతి తగ్గేవరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు**

**బీబీనగర్, అక్టోబర్ 30 ప్రభాతవార్త**



:వరద ఉధృతి తగ్గేవరకు ప్రజలు వాగులు దాటకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం రుద్రవెల్లి వద్ద మూసి వరద ఉధృతిని గురువారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ జిల్లాలో రుద్రవెల్లి, సంగెం వద్ద రెండురోజులుగా ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలకు మూసి వరద ఉధృతంగా ప్రవహిస్తోందని అన్నారు. వరద ఉధృతికి రుద్రవెల్లి జూలూరు, బొల్లేపల్లిసంగెం గ్రామాల మధ్య వరద ఉధృతి తగ్గే వరకు రాకపోకలు బంద్ చేయడం జరిగిందని తెలిపారు .ప్రయాణికు,వాహనదారులు ఎవరు కూడా వరద ప్రవాహంలో నుండి దాటడానికి సాహసం చేసి ప్రాణాల ముప్పు తెచ్చుకోవద్దని తెలిపారు. ప్రజలు ఫోటోలు దిగడానికి కానీ, చేపలు పట్టడానికి కానీ వెళ్ళవద్దని తెలిపారు. జిల్లాలో రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, వైద్య సిబ్బంది అందరూ కూడా అప్రమత్తంగా ఉండి ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందన్నారు.ప్రజలు కూడా వర్షాలు తగ్గిన తర్వాత కాచి వడపోసి చేర్చిన నీటిని మాత్రమే తాగాలని సూచించారు. దాని వలన వ్యాధులు ప్రబలకుండా ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. వర్షపు నీరు నిలిచిన చోట ఆయిల్ బల్స్ వెయ్యాలని సంబంధిత అధికారులకు తెలిపారు.కార్యక్రమంలో తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, ఎంపీడీవో వై. శ్రీనివాస్ రెడ్డి, ఆర్ ఐ వెంకట్ రెడ్డి, పోలీసు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని షరతులు లేకుండా కొనుగోలు చేయాలి

**మాజీ ఎంపిటిసి సాల్వేరు అశోక్**

*రామన్నపేట,అక్టోబర్30 ప్రభాత వార్త*



గత రెండు రోజులుగా తుఫాన్ కారణంగా కురిసిన అకాల వర్షాలతో వేలాది మంది రైతుల ధాన్యం తడిసి పాడవుతున్నాయని రామన్నపేట మాజీ ఎంపిటిసి సాల్వేరు అశోక్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఎటువంటి షరతులు లేకుండా తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులు తమ కష్టార్జిత పంటలను రక్షి ంచుకునే స్థితిలో లేరని, వర్షంలో ధాన్యం నానిపోవడంతో తీవ్రమైన అయోమయం నెలకొన్నదని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్ రైతులకు భరోసా ఇవ్వాలని, ప్రతి రైతు దగ్గర నుంచీ ప్రభుత్వం ధాన్యాన్ని నేరుగా కొనుగోలు చేయాలని అన్నారు. అదనంగా, ధాన్యం నిల్వ చేసేందుకు ప్రత్యేకమైన గోదాములు, తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన రూ.500 బోనస్ హామీని వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## రైతులు తెచ్చిన ధాన్యాన్ని తేమ శాతం వచ్చిన వెంటనే కొనుగోలు చేయాలి

*భూదాన్ పోచంపల్లి,అక్టోబర్ 30, ప్రభాత వార్త:*



మండల పరిధిలోని గురువారం పిలాయిపల్లి గ్రామంలో పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ఏ సి ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో తేమ శాతం మిషన్ పని చేయకపోవడంతో నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే మార్చాలని ఆదేశాలు జారీ చేశారు.కొనుగోలు కేంద్రాలకు వచ్చిన కుప్పలు ఎన్ని తేమ శాతం వచ్చాయి, ఎన్ని కాంటా వేశారని అడిగి తెలుసుకున్నారు.కేంద్రంలో ధాన్యం తూర్పార పడుతున్న రైతులతో మాట్లాడుతూ.. ఎన్ని రోజులు అయింది కేంద్రానికి వచ్చి నిన్న వచ్చిన వర్షానికి ఏమైనా తడిసింధ అని అడిగి తెలుసుకున్నారు. రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ సూచించారు,ప్రతిరోజు తేమ శాతం చెక్ చేసి ఎప్పటికపుడు ధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశించారు,ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి,పిఏసిఎస్ సీఈవో రెబ్బసు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ లో ట్రైని డిప్యూటీ కలెక్టర్లు

*బీబీనగర్, అక్టోబర్ 30 ప్రభాతవార్త:*



పంచాయతీరాజ్ శాఖ సంబంధించి ఒకరోజు శిక్షణ లో భాగంగా గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి జిల్లా పరిషత్ సీఈవో శోభారాణి ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు సిద్ధల కృతిక, సాత్విక్ నాయక్ లతో కలిసి వచ్చారు. మూడు అంచల పంచాయతీరాజ్ వ్యవస్థ గురించి ఎంపీడీవో వై. శ్రీనివాస్ రెడ్డి విపులంగా తెలిపారు. అనంతరం మండలంలోని రుద్రవెల్లి గ్రామంలో గల మూసి వాగును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీఓ దినకర్ సూపరింటెండెంట్ హరి శివకుమార్ పిఆర్. ఎఇ రాకేష్ కుమార్, ఆర్ డబ్ల్యుఎస్ ఎఇ. రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ లైన్‌మన్ మృతి పట్ల విద్యుత్ సంఘాల నిరసన

*భువనగిరి రూరల్ అక్టోబర్ 30 ప్రభాతవార్త:*

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో బుధవారం కురిసిన వర్షాల కారణంగా ట్రాన్స్ఫార్మర్ కూలిపోవడంతో తిరిగి ఏర్పాటు చేయడానికి వెళ్లిన అసిస్టెంట్ లైన్‌మన్ ఒర్సు నరేష్ విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. లైన్మెన్ మృతికి అధికారుల నిరక్ష ్యమ్లే కారణమని విద్యుత్ ఉద్యోగ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని డివిజన్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జేఏసీ సంఘ నాయకులు మాట్లాడుతూ కింది స్థాయి కార్మికులపై అధికారుల అధిక ఒత్తిడితో కార్మికులు మానసిక వేదనకు గురై ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలోతెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్1104 అధ్యక్షులు పడిగం యాదగిరి,జిల్లా కార్యదర్శి అమర్నాథ్,విద్యుత్ బీసీ అసోసియేషన్ కార్యదర్శి బొబ్బిలి మురళి,విద్యుత్ ఎస్సీ/ఎస్టీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దొడ్డి యాదగిరి,రాజేష్,327 యూనియన్ తరఫున కుసంగి శ్రీనివాస్,హెచ్ఎంటీ తరఫున బొట్ల రమేష్, జోగు వెంకటేశం, మీర్జా షకీల్ బెగ్, టి. రమేష్ రెడ్డి, పి. సత్యనారాయణ, బాల్ నరసింహ, సిద్ధి లింగం, జి. బాబు గౌడ్, ఎస్. బాబురావు, ఎం.ఆర్. రవీందర్, విజయ్ కుమార్, శ్రీనివాస్, వెంకటేశ్వర, మహేష్, గోపాల్, భావా సింగ్, జంగయ్య, నందు, స్వరూప, స్వప్న, విజయలక్ష్మి ్మ తదితరులు పాల్గొన్నారు.



# తుఫాన్ నష్ట నివారణకు అధికారులందరూ సమన్వయంతో పని చేయాలి

మిర్యాలగూడ, అక్టోబర్ 30: ప్రభాతవార్త



:మొంథా తుఫాన్ వల్ల కలిగిన నష్ట నివారణకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా సమన్వయంతో చిత్తశుద్ధితో పని చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బిఎల్ ఆర్ ) అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తుఫాన్ వల్ల వివిధ శాఖలకు కలిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోడ్లు!! భవనాల శాఖ అధికారులు దెబ్బతిన్న రోడ్లను పరిశీలించాలని, గ్రామీణ ప్రాంతాల్లో రైతుల ధాన్యం రవాణా తో పాటు వివిధ రకాల అవసరాలకు ఉపయోగపడే రైతుకు మిల్లుల వద్ద ఎలాంటి ఇబ్బంది కలగకుండా పోలీసులు నిరంతరం పర్యవేక్షి ంచాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందికరంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. మండల విద్యాధికారులు ఉపాధ్యాయులతో సమావేశాలు ఏర్పాటు చేసి ఏ సమస్యలున్నా గుర్తించి వాటిని సంబంధించిన అధికారులకు తెలియజేసే బాధ్యత చేపట్టాలన్నారు. విద్యుత్ సమస్యలకు సంబంధించి అధికారులు గాలికి తగ్గిపోయిన కరెంటు లైన్లు, పోల్స్ అన్నింటిని గుర్తించి వాటిని వెంటనే పునరుద్ధరించేలా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో డిఎస్పి రాజశేఖర్ రాజు, కమిషనర్ శ్రీనివాస్, ఇంచార్జ్ ఏ డి ఏ ధీరావత్ సైదా నాయక్, మిల్లర్స్ అధ్యక్ష కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, బోగవెల్లి వెంకటరమణ చౌదరి, కోశాధికారి గందె రాము, డి ఈ శ్రీనివాస చారి, ఏ డి ఈ కోడి రెక్క రవికుమార్, ఎంఈఓ బాలు నాయక్, పి ఆర్ ఏ ఈ వరలక్ష్మి, రెవెన్యూ, పోలీస్,వ్యవసాయ, మున్సిపాలిటీ, రోడ్లు!! భవనాలు, పంచాయతీరాజ్, విద్యుత్, నీ టి సరఫరా తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ఎమ్మెల్యే బీఎల్ఆర్.

మిర్యాలగూడ, అక్టోబర్ 30. ప్రభాతవార్త:.



మొంథా తుఫాన్ వల్ల పంట నష్టపోయిన రైతుల పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టాన్ని అంచనా వేసి పరిహారం అందించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తు ల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) అన్నారు. గురువారం నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో రైతులతో కలిసి పడిపోయిన పంట పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడి వారికి భరోసా కల్పించారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసేలా కొనుగోలు కేంద్ర నిర్వాహకులతో పాటు మిల్లర్లు సహకరించాలని కోరారు. తడిసిన ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బందులు పెట్టకుండా మిల్లర్లు మానవత దృక్పథం వ్యవహరించి దిగుమతులు సాఫీగా జరిగేలా చూడాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని ఎల్లప్పుడూ రైతులకు అండగా ఉంటుందన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఇన్ పు ట్ సబ్సిడీ కింద ప్రభుత్వం సహాయం అందించేలా మాట్లాడుతానన్నారు. వ్యవసాయ అధికారులు రైతుల పంట పొలాలను పరిశీలించి వారికి భరోసా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పగిడి రామలింగయ్య యాదవ్, కోడి రెక్క శౌరి, యువనేత సా రెడ్డి శంకర్ రెడ్డి, రైతులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎకరానికి 30 వేల నష్ట పరిహారం ఇవ్వాలి

మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

మిర్యాలగూడ అక్టోబర్ 30 ప్రభాతవార్త


తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన పంట పొలాలకు పరిహారం అందించి ఆదుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మిర్యాలగూడ మండలం గూడూరులో నేలకొరిగిన వరి పంట పొలాలను పరిశీలించారు. రైతులను పరామర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ తో రైతులకు తీరని అన్యాయం జరిగిందని, వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేసుకుంటే ప్రకృతి వైపరీత్యాల రిత్యా పంటలు దెబ్బతిని రైతులకు ఆర్థికంగా నష్టం వాటిల్లిందన్నారు. పాలు పోసుకొని గింజ గట్టి పడే సమయంలో ఈదురుగాలులు తుఫాను కారణంగా వరి పంటలన్నీ నేలకొరిగాయన్నారు.ఎకరానికి 30 నుంచి 40 వేల రూపాయల వరకు పెట్టుబడి పెట్టారని, తీరా పంట చేతికి వచ్చిన సమయంలో తుఫాను కారణంగా పంట నాశనం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం



వెంటనే వ్యవసాయ అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపించి సర్వే నిర్వహించి నష్టపోయిన రైతుల వివరాలను సేకరించాలన్నారు.ఎకరానికి 30 వేల పరిహార అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తడిసిపోయిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేసి ఆదుకోవాలన్నారు. ఆయన వెంట రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవి నాయక్, పిల్లుట్ల సైదులు, రవీందర్ నాయక్, సత్యనారాయణ, బదావత్ శీను, మోతిలాల్, రవి,మానేందర్, శేఖర్, శంకర్ లున్నారు.

## దేవాలయ కమిటీకి జరిమానా

భువనగిరి రూరల్ అక్టోబర్ 30 ప్రభాతవార్త :




భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామానికి చెందిన త్రిలింగేశ్వర స్వామి దేవాలయం పరిధిలో ఉన్న చెట్లను అక్రమంగా విక్రయించిన ఆలయ కమిటీ సభ్యులపై గ్రామస్తులు అడవి శాఖ అధికారులకు ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టిన అధికారి రమేష్ నాయక్ చెట్లు నరికిన వారికి 12వేల 160 రు జరిమానా విధించారు. ఇకముందు ఎవరైనా అక్రమంగా చెట్లను నరికితే జరిమానా తో పాటు చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## పశువుల కొట్టం కూలి కాడెద్దులు మృతి

గుండాల, అక్టోబర్ 30 (ప్రభాతవార్త)

మొంథా తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షం గుండాల మండలంలో విస్తృత నష్టం కలిగించింది. ఈ క్రమంలో మండలంలోని వెల్మజాల గ్రామంలో పశువుల కొట్టం కూలి రెండు కాడెద్దులు మృతి చెందిన విషాద ఘటన చోటుచేసుకుంది.స్థానిక సమాచారం ప్రకారం, వెల్మజాల గ్రామానికి చెందిన నర్రముల యాదయ్యకు చెందిన రెండు పాడి ఆవులు బుధవారం రాత్రి వర్షం కారణంగా కూలిన పశువుల కొట్టంలో చిక్కుకొని అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాయి. మృతి చెందిన ఆవుల విలువ సుమారు రూ.1 లక్ష 20 వేలు వరకు ఉంటుందని తెలిపారు.జీవనాధారమైన పాడి ఆవులు మృతి చెందడంతో రైతు యాదయ్య తీవ్ర ఆవేదనకు గురయ్యారు. తాను ఎదుర్కొంటున్న నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణ సాయం అందించాలంటూ ఆయన విజ్ఞప్తి చేశారు.






## తక్షణమే నష్టపరిహారం అందించాలి

మిర్యాలగూడ అక్టోబర్ 30 ప్రభాతవార్త



తుఫాన్ ప్రభావంతో వరి పొలాలన్నీ నీట మునిగినందున రైతాంగాన్ని ఆదుకోవాలని మిర్యాలగూడ టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిలకల వెంకన్న యాదవ్ కోరారు. గురువారం మిర్యాలగూడ మండలంలోని రాయిని పాలెం,ఆలగడప గూడూరు తదితర గ్రామాలలో పడిపోయిన వరి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎకరానికి 25 వేల చొప్పున నష్టపరిహారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే రైతులకు అందించాలన్నారు.

## పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ లను విడుదల చేయాలి

విద్యాసంస్థల బందు విజయవంతం




మిర్యాలగూడ అక్టోబర్ 30 ప్రభాతవార్త

పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుర్ర సైదా నాయక్ అన్నారు. గురువారం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర బందు పిలుపు మేరకు మిర్యాలగూడలో విద్యాసంస్థలను బందు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు జగన్ నాయక్, న్యూ మాన్, కోటేష్,అనిల్, వెంకటేశ్వర్లు, బన్నీ, హనుమంత్,ప్రసన్న, నవ్య,కావ్య, కళ్యాణి, పవన్ అంజి,వంశీ, వరుణ్, నాగు తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న వరి పొలాలు పరిశీలించిన వ్యవసాయ అధికారులు

మిర్యాలగూడ. అక్టోబర్ 30 ప్రభాతవార్త



అకాల వర్షం కారణంగా మిర్యాలగూడ మండల పరిధిలో దెబ్బ తిన్న వరి పొలాలను గురువారం మిర్యాలగూడ ఇన్చార్జి ఏ డి ఏ ధీరావత్ సైదా నాయక్, ఏ ఈ ఓ షఫీ లు పరిశీలించారు. మిర్యాలగూడ మండలం తుంగపాడు గ్రామంలో రైతులు కంచుగంట్ల లింగయ్య యాదవ్, వైట్ల రాంబాబు, మచ్చ సైదులు తదితరుల పొలాలు తుఫాన్ తాకిడికి దెబ్బతిన్న పొలాల వివరాలను రైతుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ చేతి కొచ్చే దశలో వరి పంట దెబ్బ తిని దిక్కు తోచని స్థితిలో ఉన్నామని, నష్టపోయిన రైతుల వివరాలు నమోదు చేసి ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు కట్టెబోయిన వెంకన్న, మచ్చ రాములు, మంగమ్మ, నాగయ్య, గట్టయ్య, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన వరి పంటకు ఎకరానికి 20వేల పరిహారం చెల్లించాలి

నేరేడుచర్ల అక్టోబర్ 30 ప్రభాతవార్త

మొంథా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన వరి పంటకు ఎకరానికి ప్రభుత్వం 20వేల రూపాయల పంట నష్టపరిహారాన్ని చెల్లించి రైతులను ఆదుకోవాలని జిల్లా బిజెపి అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి డిమాండ్ చేశారు, గురువారం ఆమె నేరేడుచర్ల పట్టణము మండలంలో పంట నేలకొరిగి నష్టపోయిన వరి పొలాలను పరిశీలించిన సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఈదురుగాలులకు తుఫాన్ వలన వరి పంట నేలకొరిగి రైతులు తీవ్రంగా నష్టపోయినందున నష్టపరిహారంతో పాటు ప్రభుత్వం వెంటనే



ఎకరానికి 7500 రూపాయల రైతు భరోసాను విడుదల చేయాలని కోరారు, రైతులతో మాట్లాడి పంటల నష్టంపై వివరాలు తెలుసుకున్నారు. వర్షాల తీవ్రతతో పంట పొలాలు నీటమునిగిన పరిస్థితి, నేల ఒరిగిపోవడం వంటి సమస్యలను పరిశీలించారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం తక్షణం పరిగణనలోకి తీసుకుని సహాయక చర్యలు ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వం రైతులకు అమలు చేస్తున్న కిసాన్ పసల్ భీమా యోజన ను రాష్ట్రంలో వెంటనే అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు, రైతుల కష్టం వృథా కాకుండా ప్రభుత్వం వెంటనే పంట నష్టం అంచనా వేసి, నష్టపరిహారం అందించాలని కోరారు. బీజేపీ పార్టీరైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నేరేడు చర్ల పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శులు ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, కాలం నాగయ్య, బీజేపీ నాయకులు తాళ్ల నరేందర్ రెడ్డి, కాంపెల్లి నారాయణరెడ్డి, పవన్, భైరరెడ్డి శ్రీనివాసరెడ్డి, విమల, రైతులు తదితరులు పాల్గొన్నారు

## నిరుపేదలకు నిత్యవసర సరుకుల పంపిణీ

నేరేడుచర్ల అక్టోబర్ 30 ప్రభాతవా



రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నేరేడుచర్ల పట్టణ ఆర్యవైశ్య మహిళా విభాగ్ ఆధ్వర్యంలో పట్టణ మహిళా విభాగ్ అధ్యక్షురాలు కంది బండ వాసంతి హరి ప్రసాద్ ల కుమార్తె రాచర్ల కావ్య సతీష్ పుట్టినరోజు పట్టణ మహిళా కార్యదర్శి పోలిశెట్టి అశోక్ సరస్వతి ల కుమార్తె శృతి లోకేష్ పెళ్లి సందర్భంగా ముగ్గురు నిరుపేదలకు4500 రూపాయల విలువగల నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్ గేల్లి మహాలక్షి ్ర, మాజీ వైస్ ఎం పి పి తాళ్లూరి లక్షీ ్రనారాయణ ఊటుకూరు నటరాజ్, గజ్జల కోటేశ్వరరావు, చందా కిషన్, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు గరిణి జ్యోతి, గుండా నాగలక్షి ్ర, చందమాధవి నోముల మాధవి తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 30, ప్రభాత వార్త :



హుజూర్ నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో గురువారం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం (పిపీసీ ) అధ్యక్షులు జక్కుల నరేంద ర్ యాదవ్ ఆధ్వర్యంలో ఆర్డిఓ వి శ్రీనివాసులు ప్రారంభిం చారు. ఆర్డీవో వి శ్రీనివాసులు, పిఎసిఎ స్ చైర్మన్ జక్కుల నరేందర్ యా దవ్ లు మాట్లాడుతూ రైతులు తమ యొక్క ధాన్యాన్ని ఆరబె ట్టుకొని తేమ 17 శాతం మించ కుండా ధాన్యాన్ని తూర్పార బట్టి కొను గోలు కేంద్రానికి తీసుకువ చ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్ద తు ధరను పొందాలని తెలిపా రు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షులు దేశము ఖ్ రాధిక అరుణ్ కుమార్ వ్యవసా య శాఖ ఏ డి ఏ రవి, ఏవో స్వర్ణ , ఏ ఈ ఓ ముస్తఫా మార్కె ట్ సెక్రటరీ సంతోష్ కుమార్, ఘని, సంఘ డైరెక్టర్లు కంచర్ల మధుసూదన్ రెడ్డి , దేవరం మల్లీశ్వరి, గోసుల శ్రీను జక్కుల మల్లమ్మ మీసాల శ్యాంసుందర్, దుగ్గి బ్రహ్మం, భూ క్య లచ్చిరాం నాయక్ , రాయల వెంకటేశ్వర్లు, జక్కుల మల్లయ్య జక్కుల శంబయ్య రైతులు పాల్గొన్నారు

## నేడు ఏఐటియుసి 106వ ఆవిర్భావ దినోత్సవం

హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 30, ప్రభాత వార్త :

దేశవ్యాప్తంగా సిపిఐ పార్టీ అనుబంధ కార్మిక సంఘ యూ నియన్ ఏఐటీయూసీ 106 వ ఆవిర్భావ దినోత్సవం శుక్రవారం నిర్వహించడం జరుగుతుందని ఏఐటీయూసీ అనుబంధ కార్మిక నాయకులు కార్మికులు, పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాస్ పిలు పునిచ్చారు. గురువారం జరిగిన ఏఐటియూసి ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ భారతదేశంలో స్వాతంత్రానికి పూర్వమే 1920 లో ఏర్పడి కార్మికుల సమస్యలపై రాజీ లేని పోరాటాలు చేసిన యూనియన్ ఏఐటీయూసీ అన్నారు. ఏఐటీ యూసీ జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్ మాట్లాడుతూ సమ స మాజ స్థాపన కోసం కార్మిక వర్గ రక్షణ కోసం ఆవిర్భవించిన ఏఐ టీయూసీ బలోపేతానికి కార్మికు లు కృషి చేయాలి అన్నారు. ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా, మండల కేంద్రాలలో కార్మి కులు ఘనంగా నిర్వహించాలని పిలు పు ఇచ్చారు. ఈ సమావేశం లో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షు లు ఎస్కె లతీఫ్, నాయకులు ఇందిరాల వెంకటేశ్వర్లు రాఘవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఉధృతంగా ప్రవహిస్తున్న మూసి



నేరేడుచర్ల అక్టోబర్ 30 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి వద్ద మూసీ నది గురువారం ఉధృతంగా ప్రవహిస్తుంది, మొంథా తుఫాన్ ప్రభావంతో హైదరాబాదు లో, స్థానిక పరిసర ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు మూసినదలోకి వరద నీరు చేరుతుండడంతో ఉధృతంగా ప్రవహిస్తుంది, మండలంలోని చిల్లేపల్లి సమీపంలో గతంలో ఉన్న పాత వంతెన పైనుండి నీరు ప్రవహిస్తుంది, ఉధృతంగా ప్రవహిస్తున్న మూసి నీటి ప్రవాహాన్ని వాహన చోదకులు ప్రయాణికులు పరిసర ప్రాంత ప్రజలు మూసి వంతెనపై నుండి తిలకిస్తున్నారు, మిర్యాలగూడ కోదాడ రహదారిపై ఉన్న ఈ మూసి వంతెన వద్ద ఉధృతంగా నీరు ప్రవహిస్తుండడంతో ప్రవహిస్తుండడంతో ద్విచక్ర వాహన చోదకులు, కార్లు జీపులలో ప్రయాణిస్తున్న ప్రైవేట్ వాహనాల ప్రయాణికులు మూసి ఉధృత ప్రవాహాన్ని ఆనందంగా పరిశీలిస్తున్నారు

## ఎకరాకు 40 వేలు నష్టపరిహారం చెల్లించాలి

. హుజూర్ నగర్ రూరల్,అక్టోబర్ 30,ప్రభాతవా



మొంథా తుఫానుతో పంట నష్టపోయిన రైతులకు ప్రతి ఎకరాకు రూ.40వేలు నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దుగ్గి బ్రహ్మం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం హుజూర్ నగర్ మండల పరిధిలోని శ్రీనివాసపురం గ్రామం ,పరిసర ప్రాంతాల్లో తుఫాన్ ప్రభావంతో నీట మునిగిన,నేలమట్టమైన పంట పొలాలను రైతు సంఘం, ప్రజాసంఘాల బృందంతో కలిసి వారు పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూ నీట మునిగిన పొలాలను చూస్తుంటే కడుపు తరుక్కుపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వానాకాలం నాట్లు వేసింది మొదలు యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న రైతాంగం ..అష్ట కష్టాలు పడి పంటలను కాపాడుకునేందుకు తీవ్రంగా శ్రమించారన్నారు. తీరా ఇంకో 15 నుండి 20 రోజుల్లో పంటలు చేతికొస్తుందన్న దశలో తుఫాను దెబ్బతో రైతు ఆశలు నీరుగారిపోయాయన్నారు.ఇదిలా ఉంటే కౌలు రైతుల ఆవేదన తీర్చలేనిదని వెంటనే వ్యవసాయ,రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో నీట మునిగిన,పడిపోయిన పంట పొలాలను పరిశీలించి సర్వేనెంబర్ వారిగా,రైతుల వారీగా పేర్లను నమోదుచేసి,నివేదికలను ప్రభుత్వానికి పంపాలని కోరారు. ప్రభుత్వం ఎకరాకు 40 వేలు నష్టపరిహారం చెల్లించాలని, ఐకెపి కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని పూర్తిగా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.పంట పొలాలను పరిశీలించిన వారిలో ఐద్వా జిల్లా అధ్యక్షులు తంగళ్ళ వెంకట చంద్ర, పిన్నపరెడ్డి వెంకటరెడ్డి, పారుపల్లి శ్రీనివాస్, తంగేళ్ల గోపరాజు, వెంగ్రెడ్డి నారాయణరెడ్డి ,కుక్కడపు వెంకన్న , రైతులు గుండెబోయిన రాజాలు ,లింగ రాజు, పున్నారెడ్డి, కృష్ణమూర్తి , చిరంజీవి ,నాగరాజు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

## సైబర్ వారియర్స్ శిక్షణ పూర్తి చేసిన ఇంపాక్ట్ ట్రైనర్స్



నేరేడుచర్ల అక్టోబర్ 30 ప్రభాతవార్త

మేడ్చల్ లో నిపోలీస్ శిక్షణ కేంద్రంలో లయన్స్, ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లయన్స్ గవర్నర్ ఇంపాక్ట్ ఫౌండర్ గంపా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన సైబర్ వారియర్స్ ఒక్కరోజు శిక్షణను నేరేడుచర్లకు చెందిన ఇంపాక్ట్ డైరెక్టర్ వీరవల్లి శ్రీలత, క్లబ్ అధ్యక్షుడు సరికొప్పుల నాగేశ్వరరావు, కోశాధికారి పోలిశెట్టి శ్రీధర్ , ట్రైనర్ కొత్త లక్ష ్మణ్ శ్రీనివాసులు పూర్తిచేసి డిఎస్పి కెవి విజయ్ కుమార్ శిక్షణ కేంద్రం వైస్ ప్రిన్సిపల్ చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందుకున్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూటెక్నాలజీని ఉపయోగించి సైబర్ నెరగాళ్లు విచ్చలవిడిగా నేరాలకు పాల్పడుతూ ఎంతోమంది యువకులను కుటుంబాలను భయభ్రాంతులను చేస్తూ శారీరకంగా మానసికంగా ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఈ ఇబ్బందులు తట్టుకోలేక ఎంతో మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారని కొంతమంది పరువు కోసం బయటికి కూడా చెప్పడం లేదని. అలాంటి వాటిని అరికట్టాలి సమాజాన్ని దేశాన్ని సైబర్ నేరాలు నుంచి రక్షి ంచాలి అన్న లక్ష ్యంతో ఈ శిక్షణను నిర్వహించారుని తెలిపారు, సైబర్ మోసాలకు ఎవరైనా గురి అయితే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి సమాచారం అందిస్తే తప్పకుండా వారి ద్వారా మనకు సహాయం జరుగుతుంది అని తెలిపారు, డిజిటల్ అరెస్ట్ అన్న పేరుతో వ్యక్తులను భయభ్రాంతులను చేస్తూ ఇంటికే పరిమితం చేస్తూ వాళ్ల నుంచి కొన్ని లక్షల కోట్ల డబ్బులు స్వాధీనం చేసుకుంటున్నారనిడిజిటల్ అరెస్ట్అనేది లేదు అన్న అవగాహన ప్రజల్లో తప్పకుండా కల్పించాలని కోరారు, శిక్షణ ఇచ్చినస్కిల్ వేధా టీం సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## బూర్గుల తండాలో కొండచిలువ హతం

నేరేడుచర్ల అక్టోబర్ 30 ప్రభాతవార్త



బూర్గుల తండాలో గురువారం సుమారు 12 అడుగుల కొండచిలువ కనిపించగా గ్రామస్తులు కొట్టి చంపేశారు, గ్రామస్తుల వివరాల ప్రకారం గత మూడు రోజుల కింద ఒక కోడిపుంజును కొండచిలువ చుట్టి వేసిందని, నేడు తిరిగి ఐదు కేజీల మరొక కోడిపుంజును చుట్టి ఉండగా స్థానిక పటాన్ రంజాన్ అనే వ్యక్తి గమనించి గ్రామస్తులకు తెలుపగా గ్రామస్తులందరూ కొట్టి చంపేశారు, అంతేకాకుండా మరొక కొండచిలువ సంచరిస్తున్న దని భావిస్తూ గిరిజనులు ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు

## గుర్తు తెలియని వృద్ధురాలు మృతి

నేరేడుచర్ల (పాలకవీడు) అక్టోబర్ 30 ప్రభాతవా



పాలకవీడు మండలం జాన పహడ్ దర్గా సమీపంలో గుర్తు తెలియని వృద్ధురాలు (60)మృతి చెందినది. స్థానికుల కథనం ప్రకారం అనారోగ్య సమస్యలతో గత 20 రోజుల నుండి దర్గా ఆవరణలోనే ఉంటూ ఎవరైనా పెడితే తింటూ దర్గా సమీపంలోనే ఉంటుంది. గురువారం ఉదయం వృద్ధు రాలు మృతి ఉండటం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు అక్కడికి చేరుకుని వృద్ధురాలి మృతదేహాన్ని హుజూర్‌నగర్ ఏరియా ఆస్పత్రికి తరలించి భద్రపరిచారు.

# వచ్చే నెలలో పాడి రైతుల బకాయి బిల్లులు చెల్లింపు: భాస్కర్ గౌడ్



**రాజాపేట, అక్టోబర్ 30, ప్రభాతవార్త:**
వచ్చే నెల నవంబర్లో మదర్ డైరీ పాడే రైతుల బకాయి పూర్తి బిల్లులు చెల్లించబడతాయని డైరెక్టర్ సంధిల భాస్కర్ గౌడ్ అన్నారు. రాజపేట లో గురువారం సందిల భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ పాడిరైతులకు రావాల్సిన బకాయి బిల్లులు వచ్చే నెలలో వస్తాయని, నేషనల్ డైరీ డెవలప్మెంట్ బోర్డు వారితో జరగవలసిన అగ్రిమెంటు దాదాపు చివరి దశకు వచ్చిందన్నారు. వచ్చేనెల ఐదవ (5)తారీకు లోపు పాడి రైతులకు బకాయి ఉన్న బిల్లులు చెల్లించే ప్రక్రియ వేగవంతం అవుతుందని, పాడి రైతులు సంస్థనీ నమ్ముకుని పాల బిల్లులు సరైన సమయంలో వచ్చిన రాకపోయినా పాలు పోసిన పాడి రైతాంగం మొత్తానికి, గ్రామాలలో సొసైటీ అధ్యక్షులకు ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు. రైతుల అవసరాలకు తమ దగ్గర ఉన్నా లేకున్నా బయటనుంచి డబ్బులు తెచ్చి అవసరాలు తీర్చిన చైర్మన్ సోదరులకు కూడా ప్రత్యేకమైన ధన్యవాదములు తెలియజేసారు. ఈ మధ్యకాలంలో గ్రామాలలో ప్రైవేట్ డైరీలో పెత్తనం అధికంగా పెరిగినదని, ప్రైవేట్ డైరీలు మొదట రైతుకు ఊరట నిచ్చే కార్యక్రమాలు చేపట్టి ఆ తరువాత అమాంతం రేటు తగ్గిస్తారని, మోసాలకు అవకాశం ఇవ్వద్దని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ జన్నపల్లి బాలరాజు రెడ్డి, పోసుకొండ దశరథ, మహమ్మద్ బాబు, రంగ పాండు గౌడ్, గుర్రాల రాజు యాదవ్, నీల బిక్షపతి, బొమ్మ కంటి రామస్వామి గౌడ్ లు పాల్గొన్నారు.

# అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి.



**యాదగిరిగుట, అక్టోబర్, 30,ప్రభాతవార్త:**
యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో బిజెపి స్టేట్ కౌన్సిలింగ్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య మండల అధ్యక్షులు గుంటిపల్లి మహేశ్వరి, సత్యనారాయణ, బుధవారం అకాల వర్షం వల్ల వరి పత్తి పంటలు నీట మునిగిపోయాయి, పంట నష్టపోయిన రైతులు కొందరూ కౌలు రైతులు ఉన్నారు, వారిని కలిసి నష్టపోయిన పంటలను సందర్శించారు, అధికారులు వెంటనే నష్టపోయిన పంటలను పరిశీలించి రైతులకు నష్టపరిహారం వచ్చేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు,బిజెపి తరపున డిమాండ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి నష్టపోయిన రైతులను చూసి ఇకనైనా వారి ధోరణి మార్చుకొని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ భీమా పథకాన్ని అమలు చేయాలని ఇప్పటికే బీజేపీ పాలిత ప్రాంతాల్లో ఫసల్ బీమా యోజన అమల్లో ఉంది దానివల్ల అక్కడి రైతులు వారి పంటలకు ఏ చిన్న నష్టం జరిగిన కేంద్ర ప్రభుత్వం వెంటనే వాళ్ళకి నష్ట పరిహారం అందిస్తుంది, కాంగ్రెస్ పాలిత ప్రాంతం అయిన మన తెలంగాణ లో మాత్రం ఫసల్ బీమా పథకం ఎందుకు అమలు చేయడం లేదు తెలంగాణ లో ఫసల్ బీమా పథకం అమలు చేస్తే మన రాష్ట్రంలో బీజేపీ ఎదుగుతుంది అనే భయం తో రైతులకు అన్యాయం చేస్తుంది ఇప్పటికైనా రైతుల గోసని దృష్టిలో పెట్టుకొని వెంటన్ నష్ట పోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించి ఫసల్ బీమా పథకం అమలు చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో రైతులు ముత్యాలు,ఉప్పలయ్య, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుంటిపల్లి సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యుడు దొంతు భరత్, సీసా వెంకటేష్, శనిగారం బాలు, తాటిపాముల వెంకటేష్, కాలువ నర్సింలు జిల్లా నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.

# రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



**త్రిమోటకొండూర్, అక్టోబర్ 30, ప్రభాతవార్త:**
అన్నం పెట్టే రైతన్న మొంథా తుఫాన్ దెబ్బకు కన్నీరు పెట్టాల్సిన దుస్థితి నెలకొంది. ఇప్పటికే భారీ వర్షాల నేపథ్యంలో వరి, పత్తి పంటల దిగుబడి అంతంత మాత్రంగానే ఉన్నప్పటికీ చేతికి అందిన కొద్ది పంటలు సైతం తుఫాను ప్రభావంతో మండల కేంద్రంలోని వంగపల్లి పి ఎ సి ఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రంలో కళ్ళాల్లో ఆరబోసిన వరి ధాన్యం రైతులు అనంతుల పాండురం గారెడ్డి, తదితర రైతుల ,వరి ధాన్యం కల్లాలో ఆరబోసిన ధాన్యం వర్షానికి తడిసిన ధాన్యం, మొలకెత్తడంతో రైతన్నలు తీవ్ర నష్టాన్ని చవిచూ డాల్సిన దుస్థితి నెలకొంది.వరి దాన్యం కొనుగోలు కేంద్రాలలో సరియైన వసతులు లేక రైతులు విలవిలాడుతున్నారు. మొలకొత్తిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు కోరారు. ఇప్పటికే చేతికొచ్చిన కొద్దిపాటి పంటలతో ఆందోళన చెందుతున్న రైతన్నలకు తుఫాను దెబ్బతో పూర్తిగా నష్టపోయే అవకాశం లేకపోలేదు.మండ లంలోని రైతులు గుండెలవిసేలా రోదిస్తున్నారు. ఇక వరి పొలాలు సైతం తుఫాను ఈదురు గాలుల నేపథ్యంలో నేలకొరిగాయి. పంట చేతికొచ్చే తరుణంలో తుఫాన్ ప్రభావం వల్ల రైతులు విలవిలలాడుతున్నారు. పంట నేలకొరవడం నీట మునగడంతో ఆరుగాలం కష్టపడిన కష్టానికి పెట్టుబడి సైతం వస్తదో రాదోనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ అధికారులు, పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

# తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి



**ఆలేరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త,**
తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాల కారణంగా రైతుల వరి తడిసి నష్టపోతోందని, ఇలాంటి పరిస్థితుల్లో మ్యాచర్తో సంబంధం లేకుండా తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు.గురువారం ఆలేరు వ్యవసాయ మార్కెట్ను సిపిఎం జిల్లా నాయకులు ఎం.ఏ. ఇక్బాల్, నాయకుడు మోరీగాడి రమేష్ సందర్శించారు,. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.రైతులు నెలల తరబడి కష్టపడి పండించిన వరి వర్షంలో తడవడంతో తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారు. మ్యాచర్ రాకపోవడం, ఆరబెట్టడానికి వర్షం ఆటంకం కలిగించడం వల్ల రైతుల కష్టాలు రెట్టింపవుతున్నాయి. జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులు, మిల్లర్లతో మాట్లాడి వెంటనే కొనుగోలు ప్రారంభించాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో వద్దేమాన్ బాలరాజు, ఘనగాని మల్లేశం, మోరీగాడి అశోక్, పాపిరెడ్డి, అంగిరేకుల శీను, లక్కాకుల శ్రీను, లక్ష్మి ్మ, మోరీగాడి మహాలక్ష్మి ్మ, మన్నే ఆంజనేయులు, మన్నే స్వరూప, కుండే అండాలు తదితరులు పాల్గొన్నారు.




## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**తుర్కపల్లి, అక్టోబర్ 30 ప్రభాతవా**
త్తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి చెందిన కొండాపురం యాదగిరి మరణించడంతో ఆయన కుటుంబానికి మాజీ సర్పంచ్ పోగుల ఆంజనేయులు 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గురువారం అందజేశారు.ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్ పలుగుల భూపాల్ ,మాజీ పాల సంఘం చైర్మన్ కొండ మల్లేశం, మాజీ వార్డు సభ్యుడు బొల్లారం రవి, కొండాపురం నరసింహులు, కొండాపురం మల్లేష్, మృతుని కుమారులు సత్యనారాయణ, విజయ్, శేఖర్ పాల్గొన్నారు

## రక్తదానం చేసిన నమిల వాసులకు సీఐ అభినందన

**రాజాపేట, అక్టోబర్ 30, ప్రభాతవార్త :**



రాజపేట మండలం నమిల గ్రామస్తులు రక్తదానం చేసి పోలీసు అధికారుల ప్రశంసలు అందుకున్నారు. పోలీసుల సంస్మరణ దినం పురస్కరించుకొని గురువారం యాదగిరి గుట్టలో లక్ష్మీ ్మ ఫంక్షన్ హాల్ లో నేమిల గ్రామం రాజాపేట బ్లడ్ డోనర్ గ్రూపు నుండి పులి చంద్రమోళి, ఉచ్చంతల మల్లేశం, బోయిని బాబు చింతల బాలేశ రక్తదానం చేసినట్లు 117 సార్లు రక్తదానం చేసిన మేక వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. వీరిని ఏసీపీ శ్రీనివాస నాయుడు, యాదగిరిగుట్ట రూరల్ సీఐ మాదాసు శంకర్ గౌడ్, రాజపేట ఎస్సై అనిల్ కుమార్ లు అభినందించారు.

## గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో లక్ష్మణ్ సాయం

**రాజపేట, అక్టోబర్ 30, ప్రభాతవార్త :**



గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన రాజపేట గంగపుత్ర కాలనీలో పూస నర్సింగరావు కుటుంబానికి ఫౌండేషన్ అధినేత గౌటే లక్ష్మణ్ గురువారం 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు కుడి కాళ్ళ వెంకటేష్, సున్నం బట్టి నరసయ్య, పిండికూర బిక్షపతి, తత్తరి బాల్ నరసింహ, సున్నం బట్టి రాజు, గౌటే దశరథ, పిండికుర మంకయ్య, వరిమడ్ల కనకయ్య, గౌటే కృష్ణ, శ్రీధర్, గౌటే అరుణ్, పాల్గొన్నారు.

## ఆలయాలకు పూజా సామాగ్రి పంపిణీ

**రాజపేట, అక్టోబర్ 30, ప్రభాతవార్త :**



దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాజాపేట మండలం లోని గ్రామాల గ్రామదేవతల గుడులను అభివృద్ధి చేసుకుంటూ ప్రతినిత్యం దీప ధూప నైవేద్యాలు జరిగేటట్టు సంకల్పించి కార్తీక మాసంలో ప్రతి గ్రామదేవతల ఆలయం లో పూజ సామాగ్రిని గురువారం పంపిణీ చేసారు. హిందువులంతా ఐక్యంగా ఉండి గుడిలను, గ్రామదేవతలని, కులదైవాలను పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మేకల రమేష్, నంగునూరు సాయిలు, పెద్దల రాము, గవ్వల సాయికుమార్, గవ్వల విష్ణు, బర్మ శ్రీశైలం, ముత్యం రాజు, కాకల నవీన్, బూరుగు వెంకట్, నరేందర్ రెడ్డి, కొల్లూరు రమేష్, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. మొత్తం మండలంలో 36 గుడులకు అందజేసినట్లు మేకల రమేష్ చెప్పారు.

# మాలిపురం సెంటర్లో అన్ని అవస్థలే

*తిరుమలగిరి అక్టోబర్ 30 ప్రభాతవార్త*

తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని మెప్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు సెంటర్లో అన్ని రైతులకు అవస్థలు ఉన్నాయి నిర్వాహకులు ఏర్పాటు చేసిన సెంటర్ వద్ద ఆ స్థలము సరైనది కాకపోవడంతో కురుస్తున్న వర్షాలతో సహా బుధవారం కురిసిన ఎడతెరిపిలేని వర్షానికి రైతుల వడ్లన్నీ తడిసి ముద్దాయి కనీసం రైతులకు పట్టాలు కూడా ఇవ్వకపోవడంతో రైతులందరూ సొంత పట్టాలు కిరాయికి తెచ్చుకొని వడ్లను ఆరబోస్తున్నారు నిర్వాహకుల నుండి ఎలాంటి సహాయ సహకారాలు లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు మాలిపురం సెంటర్ ఆ స్థలంలో కాకుండా ఎత్తైన ప్రదేశం లో పెడితే రైతులకు వర్షాలు పడిన కొద్ది గొప్ప నష్టం వాటిల్లను కానీ ఒక్కొక్కరు ధాన్యం తెచ్చి పది రోజులు గడిచిపోయినప్పటికీ కాంటాలు వేయక కాలయాపన చేయడంతో బుధవారం కురిసిన వర్షానికి ధాన్యం 30!! వరకు తడిసిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా ఇక్కడి నుండి అనువైన స్థలంలోకి సెంటర్ మారిస్తే బాగుంటుందని రైతులు అభిప్రాయాలు వ్యక్తం చేశారు ఇప్పటికైనా అధికారులు స్పందించి సెంటర్ నిర్వాహకుల పై చర్యలు తీసుకోవాలని రైతులు అధికారులను వేడుకుంటున్నారు గత యాసంగి సీజన్లో కూడా రైతులు తీవ్రఇబ్బందులకుగురయ్యారు.కా ంటాలు, ఆలస్యం కావడం తో



రోజుల కొద్ది రైతులు కేంద్రం వద్దనే వుండాల్సిన పరిస్థితి వుంది. దింతో పాటు నిర్వాహకులు తమ ఇష్టం వచ్చినట్టు తమ అనుకూలమైన వారికి ముందుగా కాంటాలు వేశారని ఆరోపణలు కూడా ఇక సెంటర్లో ఉన్నాయి ఉన్నాయి.చెన్నబోయిన సోమనర్సయ్య పది రోజుల కింద 150 బస్తాల వడ్లు తెచ్చినప్పటికీ నేటి వరకు ప్రాంతాలు వేయక పోవడంతో వర్షానికి ఒట్లు తడిచాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# అత్యవసర సమయాల్లో పోలీస్ సేవలు ఉపయోగించుకోవాలి

ఎస్పీ నరసింహ

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

ప్రజల రక్షణలో పోలీసు అనుక్షణం అప్రమత్తంగా పని చేస్తున్నారని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. వర్షాల దృష్ట్యా మూసి నది ఉధృతంగా ప్రవహిస్తున్నందున గురువారం సూర్యాపేట రూరల్ పరిధి వేదేరివారి గూడెం వద్ద మూసి నదిపై భీమారంలో లెవెల్ బ్రిడ్జి వద్ద నీటి ప్రవాహ పరిస్థితిని పరిశీలించారు. వర్షాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధిక వర్షాల వల్ల చెరువులు నదులు కుంటలు నిండి ప్రమాదకర రీతిలో ఉన్నాయని వాటిలోకి ఎవరు దిగవద్దని సందర్భంగా కోరారు. తుఫాను ప్రభావంతో రెండు రోజులుగా విస్తారంగా కురిసిన వర్షాలు దృష్ట్యా అతను చెరువులు కుంటలు నీటితో నిండి ఉండి ప్రమాదకర స్థితిలో ప్రవహిస్తున్నాయి. దీనిపై జిల్లా పోలీస్ శాఖ అప్రమత్తమై ప్రమాదకరంగా ఉన్న స్థలాల వద్ద భద్రతా చర్యలు తీసుకోవడం జరిగింది .పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేయడం నీటి ప్రవాహం లోకి ఎవరు వెళ్లకుండా రోడ్లపై బారికేడ్ లు, వాహనాలు అడ్డుగా పెట్టడం జరిగింది. అలాగే రోడ్లపై విరిగిపడిన చెట్ల



ను తొలగించడం, నీటి ప్రవాహంలో చిక్కుకున్న వాహనాలను తీయడం, ప్రమాదంలో ఉన్న ప్రజలను కాపాడే చర్యలు చేపట్టారు. అలాగే తెగిపోయిన రోడ్లను సంబంధిత అధికారితో కలిసి మరమ్మతులు చేయించడం జరిగినది అని తెలిపారు.జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజారక్షణలో నిరంతరం కృషి చేస్తుంది అన్నారు.అత్యవసర పరిస్థితుల్లో సెలవులు రద్దు చేసి సిబ్బందిని అందుబాటులో ఉంచామని అన్నారు.ఎస్పి వెంట సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, రూరల్ ఎస్ఐ బాలు నాయక్, సిబ్బంది ఉన్నారు.

# వర్షంతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి

*జాజిరెడ్డిగూడెం అక్టోబర్ 30 (ప్రభాత వార్త)*



అకాల వర్షాల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారి కష్టార్జిత పంట నష్టపోతున్నదని సిపిఎం మండల కార్యదర్శి వజ్జా శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు.గురువారం ఆయన అర్వపల్లి, రామన్నగూడెం గ్రామాలలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి మాట్లాడుతూ, తుఫాను ప్రభావంతో మండల వ్యాప్తంగా వేల ఎకరాలలో వరి, పత్తి పంటలు తీవ్రంగా నష్టపోయాయని తెలిపారు. రైతులు రాత్రింబగళ్లు శ్రమించి పండించిన వరి ధాన్యం వర్షాల వలన తడిసి ముద్దయిందన్నారు.వడ్లు తడిసి పాడైపోయిన పరిస్థితుల్లో ప్రభుత్వం వెంటనే తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యాన్ని తిరస్కరించడం రైతుల పట్ల అన్యాయం అని వజ్జా శ్రీనివాస్ అన్నారు.వరి పంటకు ఎకరాకు రూ.30,000, పత్తి పంటకు ఎకరాకు రూ.50,000 నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఐకెపి కేంద్రాల్లో సరైన వసతులు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.తేమ శాతాన్ని పెంచి తడిసిన ధాన్యాన్ని సడలింపుతో కొనుగోలు చేయాలని, రైతులను వారాల తరబడి వేధించవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి తక్షణ చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో రైతులతో కలిసి నిరసనలకు దిగుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి సిగ వెంకన్న, మరి నరసయ్య, రమత్తు వెంకన్న, పనస భద్రయ్య, పోలుదాసు జానయ్య, జడ లింగయ్య, రమావత్ రాములు, గుడిపాటి సత్తయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి, సామాజిక సేవకు అంకితం

## సేవా కార్యక్రమాల్లో ప్రశంసలందుకుంటున్న ఉపాధ్యాయుడు

## విద్యార్థుల ఉన్నతి తో పాటు సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత

## అందరికీ ఆదర్శంగా నిలిచిన ఉపాధ్యాయుడు

*నూతనకల్,అక్టోబర్ 30, ప్రభాతవార్త :ప్రభాతవార్త..*

నేటి సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైంది. విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దటంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిది. వివిధ రంగాలలో ప్రతి ఒక్కరూ రాణించడం వెనకాల ఉపాధ్యాయుడు ఉన్న సంగతి తెలిసిందే. ఉపాధ్యాయ వృత్తిని చిత్తశుద్ధితో, అంకుటిత దీక్షతో నిర్వర్తిస్తూనే మరోవైపు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ అందరికీ ఆదర్శంగా నిలిచారు నూతనకల్ మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు సామ సవేందర్ రెడ్డి ఒకవైపు విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యను అందించడంతోపాటు వారు అనుకున్న లక్ష్యాలు చేరుకునేందుకు కృషి చేస్తూనే మరోవైపు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ గ్రామాల్లో అందరి ప్రశంసలను అందుకుంటున్నారు.బదిలీలో భాగంగా 2024 జులైలో ఎర్రబాడు ప్రాథమిక పాఠశాలలో విధులలో చేరిన కానుండి పాఠశాల విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెంచడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర సర్వే లో ఎన్యుమరేటర్ గా విధులు నిర్వహించినందుకు పదివేల రూపాయల రావడంతో అవి కూడా పాఠశాల మౌలిక వసతులకు ఉపయోగించడం జరిగిందని విద్యార్థులు బ్రహ్మ ముహూర్తాలలో మేల్కొని విధంగా సుమారు 70 అల్లారం గడియారాలు పంపిణీ చేశామని ఉదయం ప్రార్థన సమయంలో ఉపయోగించే సుమారు 60 వేల విలువచేసే సౌండ్



సిస్టమ్స్ గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేశామని విద్యార్థులు చేతిరాతలో నైపుణ్యత కల్పించేందుకు 14000 రూపాయలతో విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేయడం జరిగిందని తెలిపారు. సమరయోధుల గురించి తెలియజేయడం జరిగిందని అదే పాఠశాలలో చదువుకుంటున్న నిరుపేద విద్యార్థి దంతాల అనూషకు ఇటీవల 10016 రూపాయలు తన సొంత నిధులతో ఇవ్వడం జరిగిందని వీటితో పాటు ప్రతి శనివారం పాఠశాలలో విద్యార్థులకు పండ్లు ఇవ్వడం జరుగుతుందని వీటితోపాటు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను పోటీ పరీక్షల్లో విజయాలు సాధించే విధంగా ప్రత్యేక కార్యక్రమాలు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తున్న ఉపాధ్యాయుడిని చూసి గ్రామస్తులు మేధావులు అభినందనలు తెలియజేస్తున్నారు. ఆయనకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు.




# వర్షాలతో భారీగా నష్టపోయిన రైతులు

*తిరుమలగిరి అక్టోబర్ 30 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాలలో బుధవారం కురిసిన వర్షాలకు రైతులకు భారీగా నష్టం వాటిల్లింది తిరుమలగిరి మండలంలోని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు ఏఈవోలు చేసిన సర్వేల ప్రకారం మండలంలో వరి పంట 25 ఎకరాలలో భారీగా నష్టం వాటిందని మరియు పత్తి స్వల్పంగా జరిగిందన్నారు వరి రైతులు 25 ఎకరాలలో 20 మంది రైతులు నష్టపోయారని వారు తెలిపారు అదే కాకుండా బుధవారం కురిసిన వర్షంలో ఐకెపి సెంటర్లలో రైతులు తీసుకొచ్చిన ధాన్యం భారీగా తడిసి ముద్దాయి మూడు రోజులుగా అడపాదడపా వర్షాలు పడుతూ బుధవారం ఒకేసారి రోజంతా భారీగా వర్షం రావడంతో వెలిశాల సెంటర్లలో రైతులు పోసిన దాన్యం మొలకలు వచ్చాయి తడిసిన ధాన్యాన్ని కూడా కొనాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇదే కాకుండా ప్రభుత్వము తడిసిన ప్రతి ధాన్యాన్ని గింజలు రైతుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు చేయాలని వారు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# ప్రమాదకరంగా మారిన అర్వపల్లి

*జాజిరెడ్డిగూడెం, అక్టోబర్ 30 (ప్రభాత వార్త)*

:అర్వపల్లి–కాసార్లపహాడ్ రోడ్ పై డ్రైనేజీ మోరి మధ్యలో పెద్ద గుంత ఏర్పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రోడ్‌పై నిత్యం రద్దీగా వాహనాలు సంచరిస్తుండటంతో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది.ఈ మార్గంలో ప్రసిద్ధ లక్ష్మీ నరసింహ దేవాలయం ఉండటంతో పాటు ప్రతి మంగళవారం సంత కూడా జరుగుతుంది. అలాగే మద్యం దుకాణాలు ఉండటం వల్ల రోజూ ట్రాఫిక్ అధికంగా ఉంటుంది. సింగిల్ లైన్ రోడ్ కావడం, మధ్యలో గుంత ఏర్పడడం వలన వాహనాలకు అంతరాయం ఏర్పడి ట్రాఫిక్ జాం అవుతోంది.గుంత చుట్టూ రాళ్లు ఉంచడంతో వాహనదారులు జారిపడి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వారంగా ఈ సమస్య కొనసాగుతున్నా, సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు వేముల మధు, జిల్లా కిరణ్ కుమార్, నాసిర్, బాబు విమర్శించారు.

# రన్ ఫర్ యూనిటీ ని విజయవంతం చేయాలి


*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

నేడు ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకుని నిర్వహిస్తున్న జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా నేడు ఉదయం 6 గంటలకు ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజ్ చౌరస్తా నుండి మినీ ట్యాంక్ బండ్ వరకు జిల్లా కేంద్రంలో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఐక్యత కోసం పరుగు రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. అలాగే జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం సంబంధిత పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నందున స్థానిక పౌరులు యువత అధిక సంఖ్యలో పాల్గొని జాతి ఐకమత్యం చాటాలని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలను స్మరించుకోవడంతో పాటు, దేశీయ ఐక్యతకు అంకితభావాన్ని వ్యక్తపరచే అవకాశం కలుగుతుంది అన్నారు. అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ వృథాగా పోతున్న నీరు

*తుంగతుర్తి. అక్టోబర్ 30. :ప్రభాతవార్త..*

మండల పరిధి లో ని సంగెంలోని సంగెం,కోడూరు మధ్య ఉన్న బంధం వాగుపై మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజ్ కావడంతో నీరు వృథాగా పోతుంది. ఇది గత రెండు రోజుల నుంచి ఈ మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ కావడంతో నీరు వృథాగా పోతున్న పట్టించుకునే నాథుడే లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఒకవైపు వరదలు మరోవైపు పైపులైను లీకుకావడంతో కలుషితమైననీళ్ల తప్ప ఏమీ లేదని, అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులుకోరారు.



# మాగంటి సునీత విజయం కోసం మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి ఇంటింటి ప్రచారం

*చౌటుప్పల్, అక్టోబర్ 30(ప్రభాతవార్త*

ఉప ఎన్నికల్లో దివంగత నేత మాగంటి గోపీనాథ్ ఆశయాల సాధన కోసం ఆయన సతీమణి, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తన అనుచరులతో కలిసి గురువారం నియోజకవర్గం పరిధిలోని బొరబండ డివిజన్ లో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భర్తను కోల్పోయిన దుఃఖాన్ని కూడా దిగమింగుకొని నియోజకవర్గం అభివృద్ధి కోసం కష్టకాలంలో ప్రజల సంక్షేమం కోసం, పార్టీ కోసం ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న మాగంటి సునీత కారు గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రతి ఒక్కరిని కలిసి పార్టీ ప్రణాళికలను పంచుతూ ప్రచారం నిర్వహించారు. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ కు అవకాశం ఇస్తే మరోసారి మోసం చేస్తుందని, గత ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఆరు గ్యారెంటీల పేరుతో 420 హామీలను ఇచ్చి వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. వృద్ధుల పెన్షన్ 4000 లకు పెంచలేదని, మహిళలకు 2500 ఇవ్వలేదని, రెండు లక్షల రుణమాఫీ



అందరికీ చేయలేదని, రైతుబంధును పెంచకపోగా ఇచ్చే దానిని కూడా ఎగ్గొట్టారని, పేదింటి ఆడబిడ్డలకు తులం బంగారం ఇవ్వలేదని, విద్యార్థినిలకు స్కూటీలు తదితర అనేక హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేశారని, జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ ను ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కోరారు. ఈ ప్రచారంలో కూసుకుంట్ల వెంట బీఆర్ఎస్ చౌటుప్పల్ మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, మాజీ రామాలయం చైర్మన్ దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, చౌటుప్పల్ మున్సిపల్ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, విజయ్, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ మారుతున్నారని గిట్టనోళ్లు నాపై తప్పుడు ప్రచారం

### నా ముందు మునుగోడు అభివృద్ధి తప్పా మరో ఆలోచన లేదు
### సోషల్ మీడియాలో వచ్చే దుష్ప్రచారాలను నమ్మొద్దు
### - మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి





*చౌటుప్పల్, అక్టోబర్ 30 ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ మారుతున్నారని తనపై సోషల్ మీడియాలో వస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తనదైన శైలిలో స్పష్టం చేశారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు మున్సిపాలిటీలోని లక్కారం, చౌటుప్పల్, తంగడపల్లి చెరువులను ఆయన గురువారం సందర్శించారు. అలుగు బారుతున్న చెరువులకు గంగా పూజలు నిర్వహించారు. చౌటుప్పల్ పైభాగంలోని లక్కారం, ఖైతాపురం, దండుమల్కాపురం గ్రామాల చెరువుల నిండి వరద నీరు పట్టణం మీదుగా వెళ్లడంతో పట్టణ వాసులు వరదలకు గురి కావాల్సి వస్తుందని, గత వరదల సమయంలో తాము సహసోపేతమైన నిర్ణయాలు తీసుకుని నేడు చౌటుప్పల్‌కు వరద ముప్పు ఉండకూదన్న లక్ష్యంతో ముందస్తుగానే లక్కారం చెరువు నుంచి వచ్చే వర్షపు నీటిని డైవర్షన్ చేసి వరద ముంపు నుంచి పట్టణాన్ని రక్షించామన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రూ.500 కోట్లతో ప్రాణాళిక రూపుదిద్దబోతున్నామన్నారు. తంగడపల్లి చెరువును సందర్శించిన సమయంలో పరిసరాలను పరిశీలించారు. భవిష్యత్తులో ఎకో టూరిజం ఏర్పాట్లు చేపట్టేలా ప్రణాళికలను రూపొందించాలని ఆయన అధికారులకు సూచించారు. పార్టీ మారుతున్నాని తానంటే గిట్టని సొంత పార్టీ వాళ్లతో పాటు బయటి పార్టీ వాళ్లు నాపై కావాలని విష ప్రచారం చేస్తున్నారని, సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు వార్తలను ఎవ్వరు నమ్మవద్దన్నారు. క్రమశిక్షణ గల కాంగ్రెస్ పార్టీ నాయకుగా అదిష్టానం ఏ నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటానని, ఆ మేరకే తాను ఎమ్మెల్యేగా మునుగోడు అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడతానన్నారు. రాజకీయంగా ఏ నిర్ణయం తీసుకోవాలనుకున్నా ముందస్తుగా మీడియాకు నేరుగా చెప్పే తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డిఓ వెల్మ శేఖర్‌రెడ్డి, తహశీల్దార్ వీరాబాయి, మున్సిపల్ కమీషనర్ గుత్తా వెంకటరాంరెడ్డి, నీటిపారుదల శాఖ ఈఈ మనోహర్, డిఈ రాజవర్ధన్‌రెడ్డి, ఆర్ఐలు బాణాల రాంరెడ్డి, కొప్పుల సుధాకర్‌రావు, మార్కెట్ చైర్మన్ ఉబ్బ వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, సీనియర్ నాయకులు పబ్బు రాజుగౌడ్, పాశం సంజయ్‌బాబు, కొయ్యడ సైదులుగౌడ్, మొగుదాల రమేష్‌గౌడ్, బతునతల విప్లవ్‌కుమార్, సందగళ్ల సతీష్, బొడిగె బాలక్రిష్ణ, బాబా షరీఫ్, కాంశెట్టి భాస్కర్‌గుప్తా, బొంగు జంగయ్యగౌడ్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, వెంకటయ్య, రమేష్‌గౌడ్, సుర్వి నర్సింహా, బాలరాజు, వర్కాల రవిగౌడ్ తదితరులున్నారు.

చౌటుప్పల్ వార్త



# భారీ వర్షానికి దెబ్బతిన్న పత్తి,వరి పంటల పరిశీలన

*నూతనకల్.. అక్టోబర్ 30 ప్రభాతవార్త*



..గత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి (మొంథా తుఫాన్) కి మండలంలో దెబ్బతిన్న పత్తి చేళ్లను,వరి పొలాలను గురువారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో పత్తి పంట,వరి పొలాలను పరిశీలించడంతోపాటు మండల కేంద్రంలోని తుమ్మలచెరువు, చౌటచెరువు పరివాహక ప్రాంతంలో దెబ్బతిన్న వరి పంట పొలాలను పరిశీలించి అక్కడి పంట నష్టపోయిన రైతులతో మాట్లాడారు.అనంతరం తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న పంటలపై, నీట మునిగిన పంటలపై పూర్తిస్థాయి నివేదికలను వెంటనే అందజేయాలని వ్యవసాయ అధికారిని ఆదేశించారు.మండల కేంద్రంలోని తుమ్మలచెరువు అలుగు పోయడం వలన అక్కడి పంట పొలాల్లో నీరు వచ్చి చేరడంతో తక్షణమే ఆ నీరు బయటికి పోయే విధంగా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ ఏఈ ని ఆదేశించారు. అక్కడికి వచ్చిన రైతులు మా భూములకు పట్టాలు ఇవ్వాలని కలెక్టర్ ని కోరగా మీ సమస్య త్వరలో పరిష్కారం అవుతుందని, ఇప్పటికే క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి నోటీసులు ఇచ్చి సర్వే చేశామని త్వరలో మీకు పట్టాలు ఇచ్చి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ శ్రీనివాసరావు,ఎంపీడీవో సునీత, ఎం పి ఓ శశికళ, వ్యవసాయాధికారి మల్లారెడ్డి, వ్యవసాయ విస్తరణాధికారులు జానయ్య, సాయి ప్రసాద్, భవ్య, పంచాయతీ కార్యదర్శులు శర్మ, సందీప్,వినయ్,పంట నష్టపోయిన రైతులు రామలింగయ్య,మహేందర్ రెడ్డి, లింగయ్య తదితరులు ఉన్నారు.

# పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి



*నాగారం అక్టోబర్ 30ప్రభాతవార్త*

అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ డిమాండ్ చేశారు. ఏఐకేఎంఎస్ ఆద్వర్యంలో గురువారం మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామంలో తుఫాన్ కారణంగా దెబ్బతిన్న వరి పంటలను, ఐకేపీ కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండల వ్యాప్తంగా వేలాది ఎకరాలలో వరి, పత్తి పంటలకు తీవ్రనష్టం జరిగిందన్నారు. నష్టపోయిన వరి పంటకు ఎకరాకు రూ.30,000 చొప్పున, పత్తి పంటకు ఎకరాకు రూ.50,000 చొప్పన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వరి, పత్తి రైతులను తేమ పేరుతో వారాల తరబడి వేదించకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలన్నారు. ప్రభుత్వం తక్షణమే నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలన్నారు. లేనిపక్షంలో రైతులతో కలిసి నిరసనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్, యానాలా సుధాకర్‌రెడ్డి, దంతోలు ధనంజయ్, పల్లెర్ల సోమయ్య, నాతి ఉప్పాలయ్య, అమృత, సైదులు, సంజవ్, సోమయ్య, లింగయ్య, మల్లేష్, లింగస్వామి, శేఖర్, సోమేశ్, రైతులు తదితరులు పాల్గొన్నరు.

# పంట పొలాలను పరిశీలించిన ఏవో

*అడ్డగూడూరు, అక్టోబర్ 30 ప్రభాత వార్త:*

మొంథా తుఫాన్ కారణం చేత కురిసిన భారీ వర్షాలకు నీట మునిగిన పంటలను మండల వ్యవసాయ అధికారి పాండురంగాచారి గురువారం రెవెన్యూ అధికారులతో కలిసి సందర్శించారు. అనంతరం రైతులు తీసుకోవాల్సిన చర్యలపైన పలు సూచనలు చేశారు. నష్టపోయిన పంటల అంచన వేసి ఉన్నత అధికారులకు నివేదిక పంపనున్నట్లు తెలిపారు.

# మీసేవ కేంద్రాల నిర్వహణ కోసం దరఖాస్తుల స్వీకర

*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త*

:జిల్లాలోని అడ్డగూడూర్, ఆత్మకూర్ (ఎం) , మోత్కూర్ మండలాలలో క్రింద పేర్కొన్న గ్రామాలలో నూతన మీసేవ కేంద్రాలను ఏర్పాటు చేయుటకు జిల్లా మీసేవ కమిటీ నిర్ణయించినది. ఈ కేంద్రాలను నిర్వహించుటకు ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు.. అడ్డగూడూర్ మండలం అడ్డగూడూర్ గ్రామంలో,. ఆత్మకూర్ (ఎం) మండలం ఆత్మకూర్ గ్రామంలో, మోత్కూర్ మండలం మోత్కూర్ గ్రామంలో నూతనంగా మీసేవ కేంద్రాల ఏర్పాటు చేసుకొనుటకు ఆసక్తి కలిగిన అభ్యర్థులనుంచి దరఖాస్తులను కోరారు.మంచి కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలని,కనీస విద్యార్హత డిగ్రీ లేదా అంతకంటే పై అర్హతలు,వయస్సు 21 సంవత్సరాల నుంచి44 సంవత్సరాల మధ్య ఉండాలనికేంద్రాలను నిర్వహించుటకు తగిన పెట్టుబడి సామర్థం ఉండాలన్నా రు.పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికేట్ సమర్పించాలని,అభ్యర్థుల ఎంపిక కోసం వ్రాతపరీక్ష / మౌఖిక పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు.

# నూతన వధువుకు ఆర్థిక సహాయం

*బొమ్మలరామారం అక్టోబర్ 29 ప్రభాతవార్త :*



మండలం లోని మైసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన దూసరి బాలయ్య గౌడ్ ఏకైక కుమార్తె భావన వివాహ సందర్భంగా, స్వామి వివేకానంద ఫౌండేషన్ తరపున ఫకీర్ రాజేందర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ దూసరి బాలయ్య గౌడ్ కు రూ. 5,000 ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంలో ఫకీర్ రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ సమాజ సేవ అనేది కేవలం బాధ్యత మాత్రమే కాదు, మన మానవతా విలువల ప్రతిబింబం కూడా. ప్రతి ఒక్కరూ తమ సామర్థ్యానుసారం ఇతరులకు చేయూతనివ్వడం సమాజ అభివృద్ధికి దోహదం చేస్తుందీ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పనాయకులు స్వామి వివేకానంద ఫౌండేషన్ సభ్యులు మరియు స్థానిక దండమయ్య కొండల్ యాదవ్ భాస్కర్ పాల్గొన్నారు.

## మాలిపురం సెంటర్లో అన్ని అవస్థలే

తిరుమలగిరి అక్టోబర్ 30 ప్రభాతవార్త

తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని మెప్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు సెంటర్లో అన్ని రైతులకు అవస్థలు ఉన్నాయి నిర్వాహకులు ఏర్పాటు చేసిన సెంటర్ వద్ద ఆ స్థలము సరైనది కాకపోవడంతో కురుస్తున్న వర్షాలతో సహా బుధవారం కురిసిన ఎడతెరిపిలేని వర్షానికి రైతుల వడ్లన్నీ తడిసి ముద్దాయి కనీసం రైతులకు పట్టాలు కూడా ఇవ్వకపోవడంతో రైతులందరూ సొంత పట్టాలు కిరాయికి తెచ్చుకొని వడ్లను ఆరబోస్తున్నారు నిర్వాహకుల నుండి ఎలాంటి సహాయ సహకారాలు లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు మాలిపురం సెంటర్ ఆ స్థలంలో కాకుండా ఎత్తైన ప్రదేశం లో పెడితే రైతులకు వర్షాలు పడిన కొద్ది గొప్ప నష్టం వాటిల్లును కానీ ఒక్కొక్కరు ధాన్యం తెచ్చి పది రోజులు గడిచిపోయినప్పటికీ కాంటాలు వేయక కాలయాపన చేయడంతో బుధవారం కురిసిన వర్షానికి ధాన్యం 30!! వరకు తడిసిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా ఇక్కడి నుండి అనువైన స్థలంలోకి సెంటర్ మారిస్తే బాగుంటుందని రైతులు అభిప్రాయాలు వ్యక్తం చేశారు ఇప్పటికైనా అధికారులు స్పందించి సెంటర్ నిర్వాహకుల పై చర్యలు తీసుకోవాలని రైతులు అధికారులను వేడుకుంటున్నారు గత యాసంగి సీజన్లో కూడా రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.కాంటాలు, ఆలస్యం కావడం తో రోజుల కొద్ది రైతులు కేంద్రం వద్దనే వుండాల్సిన పరిస్థితి వుంది. దింతో పాటు నిర్వాహకులు తమ ఇష్టం వచ్చినట్టు తమ అనుకూలమైన వారికి ముందుగా కాంటాలు వేశారని ఆరోపణలు కూడా ఇక సెంటర్లో ఉన్నాయి ఉన్నాయి.చెన్నబోయిన సోమనర్సయ్య పది రోజుల కింద 150 బస్తాల వడ్లు తెచ్చినప్పటికీ నేటి వరకు ప్రాంతాలు వేయక పోవడంతో వర్షానికి ఒట్లు తడిచాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## నలుగురికి ఆరు నెలలు జైలు శిక్ష, ఒక్కొక్కరికి 500 జరిమానా

.తిరుమలగిరి అక్టోబర్ 30 ప్రభాతవార్త

తుంగతుర్తి మేజిస్ట్రేట్ ఎండి గౌస్ పాషా , నలుగురు నేరస్తులకు ఒక్కొక్కరికి ఆరు నెలలు సాధారణ జైలు శిక్ష మరియు 500 రూపాయల జరిమాన విధించినారు, తిరుమలగిరి మండలం బండ్లపల్లి గ్రామానికి చెందిన, లింగంపల్లి నరసింహస్వామి, లింగంపల్లి వెంకటేశ్వర్లు, లింగంపల్లి లక్ష్మీ ,, లింగంపల్లి సుజాత లకు 2017 లో వ్యవసాయ బావి వద్ద గెట్టు పంచాయితీ విషయం లో జరిగిన గొడవలో, అప్పటి తిరుమలగిరి ఎస్ హెచ్ ఓ వి రవీందర్ రెడ్డి కేసు నమోదు చేసి, కోర్టు లో అప్పటి ఎస్సై కె మహేష్ చారు సీటు వేసినాడు, అట్టి కేసులో గురువారం అనగా తేదీ 30న తుంగతుర్తి కోర్ట్ జడ్జి ఎండి గౌస్ పాషా, ఒక్కొక్కరికి ఆరు నెలలు సాధారణ జైలు శిక్ష, 500 రూపాయలు జరిమానా విధించినారు, ఇట్టి కేసులో ప్రాసిక్యూషన్ తరపున లక్ష్మణ్ నాయక్ పీపీ వాదనలు వినిపించినారు, తిరుమలగిరి కోర్ట్ కానిస్టేబుల్ జంగం సైదులు, తిరుమలగిరి ఎస్సై వెంకటేశ్వర్లు ప్రాసిక్యూషన్ కి సహకరించినారు. ఎస్ఐ తెలిపారు.

## రైతుల మేలు కోసమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

.సూర్యాపేట టౌన్, అక్టోబర్ 30, ప్రభాతవార్త:

రైతుల మేలు కోసమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రం 1 వ వార్డు కుడ కుడ లో శ్రీ గౌతమి ఫార్మర్ మార్కెటింగ్ మ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐకెపి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వరి ధాన్యాన్ని మార్కెట్ యార్డ్ కు తీసుకువచ్చేటప్పుడు ఆరబెట్టుకొని, తేమ శాతం లేకుండా తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఐకెపి సెంటర్లలో ధాన్యం వర్షాలకు తడవకుండా టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచామని తెలిపారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ,సూర్యాపేట మండల అధ్యక్షులు కోతి గోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ వేములకొండ పద్మ, తన్వీర్ హుస్సేన్,విజయ్, సాయి నేత, ఏవో ధరావతు వెంకటేశ్వర్లు, ఏఈఓ శైలజ, రైతులు వేములకొండ లక్ష్మయ్య, సైదులు, వల్లాల రాజు, పిండిగా వెంకయ్య, వేములకొండ గణేష్, తదితరులు పాల్గొన్నారు.



## మొంథా తుపాను వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

మద్దిరాల అక్టోబర్ 30 ప్రభాతవార్త:



మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వంగూరి రమేష్ అన్నారు. గురువారం నాడు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ మొంథా తుపాన్ కారణంగా తెలంగాణలో అకాల వర్షాలతో రైతులకు కోలుకోలేని స్థితి ఏర్పడిందని రైతులు,కౌలురైతులు పంటలకు అప్పులు తెచ్చి వ్యవసాయం చేసి కోతకు వచ్చే టైములో మొంథా తుపాను రూపంలో పతిచేను. వరిపంట. కందులు ,పసుపు, మొక్కజొన్న, మిర్చి, ముఖ్యంగా నిత్య వాడుకొని కూరగాయలు ప్రతి పంట కష్టపడి నాలుగు మేతుకులు తినే టైంలో తుపాన్ కారణంగా రైతుల పంటలు మొత్తం నెల పాలు అయినవి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వరి రైతులకు ఒక్క ఎకరకు నష్టం పరిహారం 50,000 రూపాయలు చొప్పునచొప్పున ఇచ్చి రైతులను ఆదుకోవాలి కోరారు. ఐకేపీ కొనుగోలు కేంద్రంలో పోసిన వడ్లు తడిసి ముద్ద అయినా వడ్ల ను తేమ శాతం సూడకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొనాలి వాటికీ ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర రైతులకు అందివ్వాలని డిమాండ్ చేశారు.

## రిటైర్మెంట్ ఉద్యోగులకు బెనిఫిట్స్ వెంటనే అందజేయాలి



..సూర్యాపేట టౌన్, అక్టోబర్ 30, ప్రభాతవార్త:

రిటైర్మెంట్ ఉద్యోగులకు రావాల్సిన బెనిఫిట్స్ వెంటనే అందజేయాలని తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల సాధన కమిటీ అధ్యక్షులు పొనుగోటి కోటయ్య, ప్రధాన కార్యదర్శి ఎస్.కె సుభాని లు అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు దీక్ష చేపట్టారు.అనంతరం ఏవో సుదర్శన్ రెడ్డికి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ లో ఉన్న రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను చెల్లించాలని డిమాండ్ చేశారు. చాలామంది ఉద్యోగులు పదవీ విరమణ పొందిన చాలా కాలం అవుతున్నా వారికి రావాల్సిన గ్రాట్యుటీ, జనరల్ ప్రావిడెంట్ ఫండ్, గ్రూప్ ఇన్సూరెన్స్, కమ్యుటేషన్, సరెండర్ లీవులు వంటి ఆర్థిక ప్రయోజనాలు ఇంకా అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు.పదవీ విరమణ తర్వాత ఈ ప్రయోజనాల పైనే వృద్ధాప్య జీవితం ఆధారపడి ఉంటుందని, ఆర్థిక ప్రయోజనాలు అందకపోవడం వల్ల అనారోగ్య సమస్యలకు చికిత్స చేయించుకోలేక, పిల్లల పెళ్లిళ్లు, ఇతర ముఖ్యమైన ఖర్చులకు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఈ నిధులు అందక అనేకమంది విశ్రాంత ఉద్యోగులు అప్పుల పాలవుతున్నారని పేర్కొన్నారు.తక్షణమే పెండింగ్ బకాయిలను విడుదల చేసి విశ్రాంత ఉద్యోగులకు ఊరట కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తల్లాడ ఉపేందర్, దశరథ రామారావు, షేక్ అబ్దుల్లా, విద్యాసాగర్, కృష్ణారెడ్డి, దండ శ్యాంసుందర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, మల్లు వెంకట్రామిరెడ్డి, తికుళ్ళ సాయిరెడ్డి, రాపర్తి రాంనర్సయ్య, జాన్ సుందర్, నాగార్జున రెడ్డి, అంజయ్య, వెంకటేశ్వరరావు, సుధాకర్, కృష్ణమూర్తి, నరేందర్, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు పంటనష్టపోయిన రైతులను ప్రభుత్వంఆదుకోవాలి

తుంగతుర్తి . అక్టోబర్ 30. ప్రభాతవార్త:



మొంథా తుఫాను కారణంగా పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఎకరాకు 50 వేల రూపాయల చొప్పున రైతులకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని అన్నారు.కల్లాలలో ఉన్న తడిసిన ధాన్యాన్ని, మొలకెత్తిన ధాన్యాన్ని తరుగు లేకుండా కొనుగోలు చేయాలనీ అన్నారుకొనుగోలు కేంద్రాల్లో ఆలస్యం చేయకుండా వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారుపత్తి రైతు లను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో తీరిశి మండల అధ్యక్షులు నారాయణదాసునాగరాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ కత్తుల నరేష్, పార్టీ సీనియర్ నాయకులు గాజుల మహేందర్, ఉప్పుల లింగయ్య, అంబటి రమేష్, యల్లబోయిన భిక్షం, రఫీక్, సుధాకర్, సాయికృష్ణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ బుక్కరాజు తిరుపతి యాదవ్ సంతాప సభకు కరపత్రంఆవిష్కరణ


జాజిరెడ్డిగూడెం అక్టోబర్ 30(ప్రభాత వార్త)

అర్వపల్లి కేంద్రంలో పూలే అంబేద్కర్ ఆశయ పోరాట సమితి ఆధ్వర్యంలో కామ్రేడ్ బుక్కరాజు తిరుపతి యాదవ్ సంతాప సభకు సంబంధించిన కరపత్రం ఆవిష్కరణ జరిగింది.ఈ కార్యక్రమంలో సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఈదురు వీర పాపన్న గారు ప్రధాన అతిథిగా పాల్గొని కరపత్రాన్ని ఆవిష్కరించారు. నవంబర్ 1వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు ఆనంద గార్డెన్స్ పజిగిరి క్రాస్ రోడ్లో జరగనున్న ఈ సంతాప సభను ఘనంగా విజయవంతం చేయాలని ఆయన కోరారు.కామ్రేడ్ కళాకారుడు బుక్కరాజు తిరుపతన్న కు ఘన నివాళి అర్పించేందుకు అందరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తిరుపతి అనుచరులు, అభిమానులు పాల్గొన్నారు



## దెబ్బతిన్న పంటల పరిశీలించిన అధికారులు

నాగారం అక్టోబర్ 30



మండల పరిధిలోని పసునూర్, పస్తాల, నాగారం ఆవాసం బీమ్లాతండాలలో ఆకాల వర్షాలకు దెబ్బతిన్న వరి పంటలను గురువారం వ్యవసాయశాఖ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా మండల విస్తరణ అధికారి సాయిరాజ్ మాట్లాడుతూ అధిక వర్షాల వలన వరి పంటకు జరిగే నష్ట తీవ్రతను తగ్గించేందుకు రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వర్షాలకు వరి పంటలు దెబ్బతింటే పొలంలో నీటిని అంతర్గత కాలువల ద్వారా తొలగించాలని, కోత దశలో పడిపోయిన పంటలో కంకిలో మొలకలు కనపడితే 5శాతంఉప్పు ద్రావణం లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. ఇలా చేస్తే ధాన్యం మొలకెత్తడాన్ని, రంగు మారడాన్ని తగ్గిస్తుందన్నారు. అనంతరం వర్షాలకు దెబ్బతిన్న పంటలను వివరాలను సేకరించి, నమోదు చేసుకున్నారు. ఆయనతో పాటు రైతులు ఉన్నారు.

# కొనుగోలు కేంద్రాలను అధికారులు పర్యవేక్షించాలి

కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



భారీ వర్ష ప్రభావిత ప్రాంతాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం ఉంటే వెంటనే నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు.గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని కలెక్టర్ వి సి ఛాంబర్ లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సో్ ఆయన మాట్లాడారు .మొంథా తుఫాన్ వల్ల జిల్లాలో అధిక వర్షాలు కురుస్తాయని అధికారులను, రైతులను అప్రమత్తం చేయడం వల్ల కొనుగోలు కేంద్రాల్లో ధాన్యపు రాశులపై టార్పాలిన్ పట్టాలు కప్పటం వల్ల ఎక్కువగా ధాన్యం తడవలేదని అడుగు భాగాన గాని, చివరి అంచుల్లో గాని తడిస్తే వెంటనే మిల్లులకి తరలించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.కొనుగోలు కేంద్రాలను మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దారులు నిరంతరం పర్యవేక్షించాలని, ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఒక ప్రత్యేక అధికారిని ఇంచార్జిగా నియమించాలని అవసరం ఉన్న చోట ధాన్యాన్ని దగ్గరలోని ఫంక్షన్ హాల్ లో నిలువ చేసుకోవాలని,ప్రతి రోజు సాయంత్రం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యంపై నివేదిక తప్పని సరిగా సమర్పించాలని ఆదేశించారు. తడిసిన ధాన్యం పై అలాగే ఎక్కడైనా ధాన్యం కొట్టుకుపోయిన వెంటనే తమకు తెలియజేయాలని ఆదేశించారు.కలెక్టరేట్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో 24 గంటల పాటు 6281492368 నెంబర్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు,ఎవరికైనా ధాన్యం కొనుగోలు, వర్షం వల్ల ఏదైనా సమస్య ఉంటే వెంటనే ఫిర్యాదు చేస్తే తక్షణమే పరిష్కరించడం జరుగుతుందని స్పష్టం చేశారు.వ్యవసాయ అధికారులు,వ్యవసాయ విస్తరణ అధికారులు తమ పరిధిలోని ప్రాంతాల్లో పంట నష్టం అంచనాలను క్షేత్రస్థాయిలో పర్యటించి రూపొందించాలని,వరి పంట కోతకు రాని పొలాలను పచ్చిగా ఉన్నప్పుడు కోయకుండా రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.రెవిన్యూ అధికారులు, సివిల్ సప్లై అధికారులు తమ పరిధిలో ఉన్న బ్రాయిలర్ మిల్లులను సందర్శించి తడిచిన ధాన్యాన్ని బ్రాయిలర్ మిల్లులకు తరలించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.క్షేత్రస్థాయిలో పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి అధికారులు పర్యటించి ఎక్కడైనా రోడ్లు, బ్రిడ్జిలు, కల్వర్టులు డ్యామేజ్ అయితే రవాణా సౌకర్యానికి భంగం కలగకుండా వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టాలని ఆదేశించారు.ఎలక్ట్రిసిటీ,త్రాగునీరు సరఫరాకు ఎలాంటి ఆటంకం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఎక్కువ వర్షపాతం నమోదైన చోట సీజనల్ వ్యాధులు, నీటి సంబంధిత వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున అక్కడ పంచాయతీ అధికారులు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, వచ్చే 21 రోజులు పాటు వైద్య ఆరోగ్య శాఖ వారు పంచాయతీరాజ్ శాఖ వారిని సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక హెల్త్ క్యాంపులు నిర్వహించాలని సూచించారు.జిల్లాలో 80 శాతం చెరువులు పూర్తిగా నిండి ఉన్నాయని,మిగిలినవి 75 !! వరకు నిండి ఉన్నందునఎక్కడైనా చెరువు కట్టలు బలహీనంగా ఉంటే తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని, చెరువు కింద ప్రాంత ప్రజలను కూడా అప్రమత్తం చేయాలని, మూసి, బికేరువాగు, పాలేరువాగు నిండుగా ప్రవహిస్తున్నందున పరివాహక ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఇరిగేషన్,పోలీస్,రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అధికారులను ముందుగానే అప్రమత్తం చేయటం ద్వారా ప్రాణ నష్టం, పశు నష్టం లు జరగకుండా చూసామని పంట నష్టం పై రెండు రోజుల్లో పూర్తి నివేదిక ఇవ్వాలని అగ్రికల్చర్ అధికారులను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జెడ్పి సీఈవో వి వి అప్పారావు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, డిపిఓ యాదగిరి,ఆర్ అండ్ బి ఈఈ సీతారామయ్య, పంచాయతీ రాజ్ ఈఈ లు వెంకటయ్య, మాధవి, ఇరిగేషన్ ఎస్సీ శివ ధర్మ,డిఎస్ఓ మోహన్ బాబు,డిఎం రాము, డి సి ఓ పద్మ, రవాణా అధికారి జయప్రకాష్ రెడ్డి,అగ్నిమాపక అధికారి కృష్ణారెడ్డి , డి ఎం హెచ్ ఓ చంద్రశేఖర్, సిపిఓ కిషన్, మిషన్ భగీరథ ఈఈ అరుణాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి తదితరులు హాజరయ్యారు.

## రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

..ఐకెపి కేంద్రాల ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకోవాలి కలెక్టర్ ఇలా త్రిపాఠి

మిర్యాలగూడ అక్టోబర్ 30 ప్రభాతవార్త :



రైతులు తాము పండించిన ప్రతి గింజ ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులేలాంటి ఆందోళన చెందోద్దని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం రాత్రి మిర్యాలగూడ మండల పరిధిలో ని రామకృష్ణ రైస్ ఇండస్ట్రీని ఆమె పరిశీలించి మిల్లర్లతో మాట్లాడారు. నల్లగొండ జిల్లాలో లక్ష 75 వేల మెట్రిక్ ధాన్యం 290 కొనుగోలు కేంద్రాలకు వచ్చిందని, దేవరకొండ ప్రాంతంలో మరికొన్ని ప్రారంభించాల్సి ందన్నారు. ఐకెపి కేంద్రాలలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లర్లు త్వరగా దిగుమతి చేసుకోవాలన్నారు. సిఎంఆర్ ధాన్యాన్ని స్టోరేజీ చేస్తున్న విధానాన్ని గోదాములలో ఆమె పరిశీలించారు. వానాకాలం సీజన్ లో సన్నధాన్యంతోపాటు ఐకెపి కేంద్రాలను ధాన్యం వస్తున్నందున మిల్లర్లు స్టోరేజ్ సామర్థం పెంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ త్రిపాఠి రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్ ను ధాన్యం స్టోరేజీ, డ్రై విధానం చేసే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. మిల్లులో 11 వేల బస్తాలను స్టోరేజ్ విధానాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె వెంట అదనపు కలెక్టర్ శ్రీనివాస్, డీఎస్ఓ వెంకటేష్, డి ఎం గోపికృష్ణ, మిర్యాలగూడ రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బోగవెల్లి వెంకటరమణ చౌదరి, ఉపాధ్యక్షులు గోళ్ళ రామ్ శేఖర్, కార్యదర్శి పోలిశెట్టి ధనుంజయ, కోశాధికారి గందె రాము, తాసిల్దార్ సురేష్ కుమార్ ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరపాలి

జిల్లా కలెక్టర్ హనుమంతరావు

బీబీనగర్, అక్టోబర్ 30 ప్రభాతవార్త:



జిల్లా వ్యాప్తంగా ఏర్పాటుచేసిన అన్ని ధాన్యం కేంద్రాలలో కొనుగోలు ప్రక్రియ సజావుగా జరగాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదని జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఇప్పటివరకు ఎన్ని ధాన్యం కుప్పలు వచ్చాయని ఇంకా పంట మీద ఎంత ధాన్యం ఉందని రైతులను అడిగి తెలుసుకున్నారు. వర్షాల కారణంగా ఏమైనా తడిసిందా, తడవకుండా టార్పాలిన్ లు కప్పుకోవాలని రైతులకు సూచించారు. పంట మీద ఉన్న వరి కూడా కొంచెం ఆరిన తర్వాత కోత కోయాలని తెలిపారు. కేంద్రంలో ఉన్న ధాన్యమును ఎంత మేరకు తేమశాతం ఉందని పరిశీలించారు. ధాన్యం కొనుగోళ్లకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని బుధవారం కురిసిన భారీ వర్షం నేపథ్యంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు జరపాలని అన్నారు. తేమ శాతం వచ్చిన ధాన్యం ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి లారీలకు లోడ్ చేసి మిల్లులకు తరలించాలని అన్నారు. ఆరుగాలం శ్రమించి రైతులు పండించిన పంట నష్టం కాకుండా అధికారులు బాధ్యతాయుతంగా ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలన్నారు. ట్రాక్ షీట్ అప్డేషన్ ఎప్పటికప్పుడు జరగాలని, ప్రతి కేంద్రంలో మౌలిక వసతులు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, ఆర్ఐ వెంకట్ రెడ్డి, ఏపీఎం మీనా పెద్దలు ఉన్నారు.

## జూబ్లీహిల్స్ లో గులాబీ జెండా ఎగరడం ఖాయం

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి

భువనగిరి రూరల్ అక్టోబర్ 30 ప్రభాతవార్త:

బై ఎలక్షన్ లో భాగంగా మాగంటి సునీత గోపీనాథ్ ని గెలిపించాలని గురువారం జూబ్లీహిల్స్ బోరబండ గురువారం డివిజన్లోని క్లస్టర్ 2 బూత్ నెంబర్ 333,322 ల పరిధిలోని స్వరాజ్ నగర్,బంజారా నగర్ లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల లో కేసీఆర్ చేసిన అభివృధి, సంక్షేమ పథకాల ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ స్థానిక బూత్ కమిటీ మెంబర్లు,కార్తీక్,లీదీ జానీమియా, భువనగిరి , జిల్లా నాయకులు కుతాడి సురేష్,పల్లెపాటి రవికుమార్, దండాబోయిన బాలరాజు,గాజుల నవీన్,మోతె మనోహర్,కరుణాకర్ రెడ్డి,కుత్బుల్లాపూర్,లీదీ అల్లవోధిన్, రాజేష్, ఆషామ్,స్థానిక పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అధికారులంతా క్షేత్రస్థాయిలో పర్యటించాలి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

మొంథా తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రాణ, పశు, ఆస్తి నష్టం వంటివి జరగకుండా చూడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లు ,ఎస్పీలు,అధికారులను ఆదేశించారు.గురువారం ఆయన హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు , ఇతర ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రంలోని మంత్రులు ,జిల్లా కలెక్టర్లు ,ఎస్పీలు,జిల్లా అధికారులతో తుఫాను ప్రభావం పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 16 జిల్లాలపై తుఫాను ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించిన విషయాన్ని గుర్తు చేశారు. ముందస్తు చర్యలు తీసుకుంటున్నప్పటికీ వరి కోతల సమయం కావడంతో తుఫాను ప్రభావము రైతులకు ఆవేదన కలిగిస్తుందన్నారు.అధికారులు అప్రమత్తంగా ఉండాలి అన్నారు.అందరి సెలవులు రద్దు చేసి క్షేత్రస్థాయిలో పర్యటించేలా చూడాలని కలెక్టర్లకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఈదురు గాలులతో విద్యుత్ అంతరాయం కలగుండా విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండాలని రోడ్లపై బ్రిడ్జిలు, లో లెవల్ కాజ్ వే ల వద్ద, దెబ్బతిన్న రోడ్ల వద్ద ట్రాఫిక్ ను డైవర్ట్ చేయాలన్నారు .ప్రజలు అవసరమైతే తప్ప రోడ్లపైకి రాకుండా అవగాహన కల్పించాలని అన్నారు.అవసరమైనచోట అత్యవసర వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.24 గంటలు ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించాలి.అధికారులతో సమన్వయం చేసుకుని ఉమ్మడి జిల్లాల మంత్రులు కలెక్టర్లను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి సూచించారు.జిల్లా కలెక్టర్లు ఎప్పటికప్పుడు సమాచారాన్ని సంబంధింత జిల్లా ఇంచార్జ్ మంత్రికి తెలపాలని,వాగులు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో స్థానిక ప్రజలను అప్రమత్తం చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు.ప్రాజెక్టుల ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి.ముందు జాగ్రత్త చర్యగా అన్ని ప్రాజెక్టుల ఇంజనీరింగ్ అధికారులు ప్రాజెక్టుల వద్ద అందుబాటులో ఉంటూ ప్రాజెక్టుల్లో కొద్ది మొత్తంలో ఖాళీగా ఉండేలా చూడాలన్నారు. పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, ప్రాణనష్టం, పశు నష్టం, పంట నష్టం జరగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ఏ ఒక్కరి ప్రాణాలకు నష్టం జరగడానికి వీల్లేదు. తుఫాను ప్రభావిత జిల్లా ఇంచార్జ్ మంత్రులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు.క్షేత్ర స్థాయిలో పర్యటించి ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలి. వారిని ఆదుకునే ప్రయత్నం చేయాలి .ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఇన్చార్జిలను నియమించాలి. ఎవరైనా నిరక్ష ్యల్ల వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వర్షాల దృష్ట్యా పంచాయతీరాజ్, మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖలు అప్రమత్తంగా ఉండాలన్నారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రెవెన్యూ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ , జిల్లా ఎస్పీ నరసింహా , రెవెన్యూ అదనపు కలెక్టర్ సీతా రామారావు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

